


# మన దునియా

RNI Number
TELTEL/2023/85680

మన అక్షరం - మన ప్రపంచం

రిపోర్టర్లు కావలెను
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
మన దునియా
9490056011, 9603969335

సంపుటి : 3 | సంచిక : 295 | జూన్ 23 మంగళవారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-



# వారికి రైతు భరోసా కట్..
# రేవంత్ రెడ్డి సర్కార్ బిగ్ ట్విస్ట్



**రైతు భరోసా పథకంలో కీలక మార్పులు**
**అర్హత లేని వారికి ఇకపై రైతు భరోసా లేదు!**

- అర్హత లేని లబ్ధిదారుల **జాబితా సిద్ధం**
- నకిలీ పత్రాలు, డుప్లికేట్ ఎంట్రీలు **పూర్తిగా రద్దు**
- అసలు రైతులకే రైతు భరోసా **నిధుల పంపిణీ**

**ప్రజాధనాన్ని కాపాడటం.. అర్హులైన ప్రతి రైతుకు న్యాయం చేయడమే లక్ష్యం!**

**మన దునియా,హైదరాబాద్:జూన్:22**

తెలంగాణలోని అన్నదాతలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీపి కబురు అందించింది.ఆర్థిక భారం ఎక్కువైనా సరే.. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు ప్రభుత్వం సర్వం సిద్ధం చేసింది. ఈనెల 30న ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలో జరగనున్న భారీ బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఈ నిధులను విడుదల చేయనున్నారు.ఈ విడతలో మొత్తం 73 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ. 9,000 కోట్లను జమ చేసేందుకు ప్రభుత్వం పక్కా ప్రణాళికను సిద్ధం చేసింది.గత యాసంగి సీజన్‌లో కేవలం రెండు ఎకరాల లోపు ఉన్న వారికే పెట్టుబడి సాయం అందించడంతో రైతుల నుంచి కొంత వ్యతిరేకత వచ్చింది. ఈసారి ఆ పరిస్థితి రాకుండా అందరికీ ఒకేసారి నిధులు జమ చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఒకవేళ నిధుల కొరత ఏమైనా ఎదురైతే.. మొదట ఎకరం

(మిగతా 2వ పేజీలో..)

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసిన రాష్ట్ర జేఏసీ.. పేస్కేల్ అమలుకు వినతి!

**మన దునియా,హైదరాబాద్:జూన్ 22**

తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డిని రాష్ట్ర ఉపాధి హామీ ఉద్యోగుల చైర్మన్ ఎలబద్రి లింగయ్య సమక్షంలో రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ (జాక్) ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. రాష్ట్ర సచివాలయంలో కేంద్ర ప్రభుత్వ కొత్త గ్రామీణ ఉపాధి హామీ చట్టం 'వీబీ జి రామ్ జి' (వికసిత్ భారత్ - గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవిక మిషన్ గ్రామీణ్) పై శనివారం ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీ తొలి సమావేశం ముగిసిన

(మిగతా 2వ పేజీలో..)



## మెట్రో ఫేజ్-2, నిధులపై కేంద్రంతో తేల్చుకోనున్న సీఎం రేవంత్‌రెడ్డి

**మన దునియా,హైదరాబాద్:జూన్ 22**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీలో ఈరోజు (సోమవారం) పర్యటిస్తున్నారు. రెండు రోజుల పాటు ఢిల్లీలోనే సీఎం ఉండనున్నారు. పలు కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి పాల్గొననున్నారు. ఈ మేరకు సీఎం పర్యటన షెడ్యూల్ బిజీ బిజీగా ఉంది.



(మిగతా 2వ పేజీలో..)

## నేను కేసీఆర్ అంత మంచోణ్ని కాదు.. వచ్చే ఐదేళ్లు సినిమా చూపిస్తా: కేటీఆర్

- ప్రత్యర్థులకు తీవ్ర హెచ్చరికలు జారీ చేసిన కేటీఆర్
- మా కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన వారిని వదిలిపెట్టేది లేదని స్పష్టీకరణ
- సప్తసముద్రాలు దాటినా వెతికి పట్టుకొస్తానని శపథం
- వచ్చే ఐదేళ్లు చిట్టి నాయుడుకి, ఆయన బృందానికి సినిమా చూపిస్తానన్న కేటీఆర్
- వర్ధన్నపేట కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ ఈ వ్యాఖ్యలు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తన రాజకీయ

(మిగతా 2వ పేజీలో..)



## రూ.70లక్షలు, 15 లారీలు.. విజయ్ జీవితాన్ని మలుపుతిప్పిన రోజు!

**మన దునియా,తమిళనాడు:జూన్ 22**

తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ 52వ పుట్టినరోజు జరుపుకుంటున్నారు. కోట్లాది మంది అభిమానులకు ఆయన ఒక స్టార్ హీరో. రాజకీయాల్లో ఆయన ఇప్పుడు ఒక శక్తి.బికానీ ఈ రెండింటికంటే ముందు విజయ్ గురించి చెప్పాల్సిన మరో కథ ఉంది. అది అధికారానికి ముందు ప్రారంభమైన సేవా ప్రయాణం. ఎన్నికల ప్రచారాలకు ముందు మొదలైన ప్రజల పట్ల బాధ్యత. తెరపై హీరోగా కనిపించిన మనిషి నిజ జీవితంలో కూడా కష్టాల్లో ఉన్న ప్రజల

(మిగతా 2వ పేజీలో..)



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

## మెట్రో ఫేజ్-2, నిధులపై కేంద్రంతో తేల్చుకోనున్న సీఎం రేవంత్‌రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

మెట్రో ఫేజ్-1 రీఫైనాన్సింగ్ వివాదంపై కేంద్రంతో తాడోపేడో తేల్చుకునేందుకు సీఎం సిద్ధమయ్యారు. మెట్రో ఫేజ్-2 విస్తరణ సమస్యలపై కేంద్రమంత్రులతో వరుసగా భేటీ కానున్నారు. ఐఆర్ఎఫ్సీ లోన్ విడుదల జాప్యంపై ప్రత్యక్ష చర్చలకు సీఎం సిద్ధం కానున్నారు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ కనెక్టివిటీ సహా మెట్రో విస్తరణ కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకురానున్నారు. రాష్ట్రానికి రావాల్సిన కేంద్ర నిధులు, ప్రాజెక్టులపై సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. యాసంగి ధాన్యం కొనుగోలు కోటా మరో 20 లక్షల టన్నులు పెంచాలని కేంద్రాన్ని డిమాండ్ చేయనున్నారు. రైతులకు యూరియా కొరత రాకుండా ముందస్తు సరఫరా కోరనున్నారు. రామగుండం యూరియా ఉత్పత్తి మొత్తాన్ని తెలంగాణకే కేటాయించాలని విజ్ఞప్తి చేయనున్నారు. రాయదుర్గం భూముల వ్యవహారంలో ఎస్‌బీఐ తీరుపై కేంద్రానికి ఫిర్యాదు చేయనున్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర ఆర్థిక మంత్రి, ఆర్బీఐ గవర్నర్ దృష్టికి ఈ అంశాలను తీసుకెళ్లనున్నారు. తన ఢిల్లీ పర్యటనలో భాగంగా కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ఖర్గే, కేసీ వేణుగోపాల్, ప్రియాంక గాంధీలతో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ కానున్నారు. మంత్రివర్గ విస్తరణ, శాఖల మార్పులపై హైకమాండ్‌తో చర్చించే అవకాశాలు ఉన్నాయి. రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రంపై సీఎం రేవంత్‌రెడ్డి ఒత్తిడి పెంచనున్నారు..

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసిన రాష్ట్ర జేఏసీ.. పేస్కేల్ అమలుకు వినతి!

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం ఈ భేటీ జరిగింది. సబ్ కమిటీ చైర్మన్‌గా ఉన్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారికి జేఏసీ నాయకులు తమ సమస్యలపై ఒక వినతిపత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా రాష్ట్ర జేఏసీ నాయకులు మాట్లాడుతూ... ఉద్యోగుల దీర్ఘకాలిక డిమాండ్ అయిన 'పేస్కేల్'ను వీలైనంత త్వరగా అమలు చేయాలని మంత్రిని కోరారు. ఎన్నో ఏళ్లుగా నలుగుతున్న ఈ సమస్యను పరిష్కరించి, ఉద్యోగులకు ఆర్థిక భద్రత కల్పించాలని వారు విన్నవించారు. జేఏసీ ప్రతినిధుల వినతిపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, తగిన న్యాయం జరిగేలా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు. సచివాలయం వేదికగా జరిగిన ఈ భేటీలో రాష్ట్ర జేఏసీ ముఖ్య నాయకులు, ప్యానెల్ సభ్యులు పాల్గొని తమ వినతులను మంత్రి ముందు ఉంచారు. ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన రావడంపై జేఏసీ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. కాగా ఇప్పటికే 'వీబీ జి రామ్ జి' కి వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేక రాసిన సంగతి తెలిసిందే!! ఈ భేటీలో రాష్ట్ర ఉపాధి హామీ ఉద్యోగుల చైర్మన్ ఎలబద్రి లింగయ్య, కో-చైర్మన్ లు మురహరి విజయ్, వెంకట్రామిరెడ్డి, అంజిరెడ్డి, మోహన్ రావు, రఘు, గిరి గౌడ్, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## మమతా బెనర్జీకి షాక్.. చైర్‌పర్సన్‌గా తొలగించిన రెబల్ వర్గం

- టీఎంసీలో మరింత ముదిరిన సంక్షోభం
- చైర్‌పర్సన్ పదవి నుంచి మమతను తొలగించిన రెబల్స్
- కొత్త కమిటీ ఏర్పాటు, అరూప్ రాయ్ నూతన చైర్మన్
- అభిషేక్ బెనర్జీని సస్పెండ్ చేసిన తిరుగుబాటు వర్గం

పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో పెను సంచలనం చోటుచేసుకుంది. తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) పార్టీలో సంక్షోభం పతాక స్థాయికి చేరింది. పార్టీ అధినేత్రి మమతా బెనర్జీని చైర్‌పర్సన్ పదవి నుంచి తొలగిస్తున్నట్లు ప్రతిపక్ష నేత, టీఎంసీ రెబల్ నాయకుడు రితబ్రత బెనర్జీ ప్రకటించారు. అసలైన టీఎంసీ తమదేనని ఆయన స్పష్టం చేశారు.కోల్‌కతాలోని న్యూటౌన్‌లో గల ఒక ఫైవ్‌స్టార్ హోటల్‌లో సోమవారం ఈ వర్గం సమావేశమైంది. ఈ సందర్భంగా సీనియర్ ఎమ్మెల్యే అరూప్ రాయ్‌ను కొత్త చైర్‌పర్సన్‌గా వాయిస్ ఓటు ద్వారా ఎన్నుకున్నారు. పార్టీ నిర్వహణ కోసం 30 మంది సభ్యులతో కూడిన ఒక కమిటీని కూడా నియమించారు. ఒకప్పుడు మమతకు అత్యంత సన్నిహితుడైన ఫిర్హాద్ హకీమ్‌తో పాటు అరూప్ బిశ్వాస్, రతిన్ ఘోష్, సబినా యాస్మిన్‌లను వైస్ చైర్‌పర్సన్‌లుగా నియమించారు. రితబ్రత బెనర్జీ, జావేద్ ఖాన్, సందీపన్ సాహాలను ప్రధాన కార్యదర్శులుగా ప్రకటించారు. తమకు 60 మంది ఎమ్మెల్యేలు, 70 మంది మాజీ కౌన్సిలర్ల మద్దతు ఉందని వారు వెల్లడించారు. ఇదే క్రమంలో మమత మేనల్లుడు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీని కూడా ఈ వర్గం పార్టీ నుంచి సస్పెండ్ చేసింది.



# వారికి రైతు భరోసా కట్.. రేవంత్ రెడ్డి సర్కార్ బిగ్ ట్విస్ట్

(మొదటి పేజీ తరువాయి)

చొప్పున ప్రారంభించి, 9 రోజుల్లో పూర్తిగా పంపిణీ పూర్తి చేసేలా వ్యవసాయ శాఖ ప్రత్యామ్నాయ ప్లాన్‌ను కూడా సిద్ధం చేసుకుంది. గత ప్రభుత్వంలా కాకుండా.. ప్రజల సొమ్ము వృథా కాకుండా కేవలం నిజమైన, సాగు చేసే రైతులకే ఈ సాయం అందేలా రేవంత్ ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకోబోతోంది. రాష్ట్రంలో ఉన్న 1.50 కోట్ల ఎకరాల భూమిలో సాగుకు పనికిరాని పడావు భూములు, రియల్ ఎస్టేట్ లేఅవుట్లు, కాలువలు, కుంటలు, బీడు భూములు ఉన్న 20 నుంచి 25 లక్షల ఎకరాలను భరోసా జాబితా నుంచి ఇప్పటికే తొలగించనున్నారు.ధనవంతులైన పెద్ద రైతులకు కాకుండా పేద, మధ్యతరగతి రైతులకు లబ్ధి చేకూర్చేలా ఈ వానాకాలం సీజన్ నుంచి 7.20 గుంటల వరకు భూమి ఉన్న వారికే భరోసా సాయం పరిమితం చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. 10 ఎకరాల కంటే ఎక్కువ భూమి ఉన్నవారిని ఈ జాబితా నుంచి మినహాయించే అవకాశం ఉంది. పత్తి వంటి పంటలు రబీలో సాగు చేయనందున.. రైతు భరోసాను కేవలం ఒకే ఒక ప్రధాన ఖరీఫ్ సీజన్‌కే పరిమితం చేయాలా? అనే కోణంలోనూ ప్రభుత్వ పెద్దలు సమాలోచనలు చేస్తున్నారు. ఎన్నికల హామీ ప్రకారం ఎకరానికి రూ. 15 వేలు ఇస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీకి తిరుగుండదని, అలాగే కౌలు రైతులను ఆదుకునేందుకు ఒక ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని కొందరు మంత్రులు సీఎంకు ప్రతిపాదనలు పెట్టారు.ఇకపై రైతు భరోసాలో ఎలాంటి అవినీతి, అక్రమాలకు తావులేకుండా ప్రభుత్వం హైటెక్ టెక్నాలజీని వాడుతోంది. వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో స్విట్జర్లాండ్ దేశానికి చెందిన సార్ మ్యాప్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకుని శాటిలైట్ చిత్రాల ఆధారంగా రాష్ట్రవ్యాప్తంగా సర్వే నిర్వహించారు.ఈ సర్వే ద్వారా రాష్ట్రంలో ఏ గ్రామంలో, ఏ సర్వే నంబర్‌లో, ఏ పంట వేశారనేది 95 శాతం ఖచ్చితత్వంతో గుర్తించారు.పైలట్ ప్రాజెక్ట్ కింద జిల్లాకు 5 గ్రామాలను ఎంపిక చేసి ఏఈఓ లతో క్షేత్రస్థాయిలో సర్వే చేయించగా శాటిలైట్ వివరాలు, క్షేత్రస్థాయి వివరాలు ఒక్కటిగానే వచ్చాయి. దీనివల్ల కేవలం పంట సాగు చేసిన వారికే ప్రభుత్వ పథకాలు అందుతాయి. అంతేకాకుండా ప్రకృతి విపత్తుల వల్ల పంట నష్టపోతే నేరుగా నష్టపరిహారం అందించడానికి, విత్తనాలు-ఎరువులు ముందే సిద్ధం చేసుకోవడానికి ఈ డేటా ప్రభుత్వానికి ఎంతో ఉపయోగపడనుంది. ప్రభుత్వం తీసుకోబోతున్న ఈ విప్లవాత్మక మార్పులతో నిజమైన పేద రైతులకు పూర్తి స్థాయిలో భరోసా దక్కనుందని స్పష్టమవుతోంది.

# రూ.70లక్షలు, 15 లారీలు.. విజయ్ జీవితాన్ని మలుపుతిప్పిన రోజు!

(మొదటి పేజీ తరువాయి)

వద్దకు ఎలా చేరుకున్నాడనే కథ.2009లో విజయ్ మక్కల్ ఇయక్కం అనే సంస్థను ప్రారంభించినప్పుడు దాన్ని చాలా మంది అభిమాన సంఘంగానే చూశారు. కానీ కాలక్రమేణా అది సాధారణ అభిమానుల నెట్ వర్క్ గా కాకుండా ప్రజలకు అండగా నిలిచే సామాజిక శక్తిగా మారింది. తమిళనాడులో రాజకీయ చైతన్యం ఎంత బలంగా ఉంటుందో అందరికీ తెలుసు. అలాంటి నేలపై వేలాది మంది యువకులను ఒక సేవా వ్యవస్థగా మార్చడం చిన్న విషయం కాదు.2018లో కేరళను వరదలు ముంచెత్తినప్పుడు లక్షలాది మంది ప్రజలు ఇళ్లను కోల్పోయారు. ఆ సమయంలో విజయ్ కేవలం సంతాపం తెలియజేయలేదు. సుమారు 70 లక్షల రూపాయల విలువైన బియ్యం, గోధుమలు, పప్పులు, మందులు, బట్టలు, పాలపొడి, మహిళలకు అవసరమైన వస్తువులతో నిండిన 15 లారీలను వరద ప్రభావిత ప్రాంతాలకు పంపించారు. ఆ సహాయం కేవలం వస్తువుల రూపంలోనే కాదు. వాటితో పాటు విజయ్ మక్కల్ ఇయక్కం సభ్యులు కూడా వెళ్లి బాధితులకు అండగా నిలిచారు. దూరం నుంచి చూస్తూ స్పందించడం ఒకటి. కష్టాల్లో ఉన్న ప్రజల మధ్యకు వెళ్లి చేయూత ఇవ్వడం మరోటి. విజయ్ రెండో దారిని ఎంచుకున్నారు.అదే ఏడాది గజ తుఫాను తమిళనాడును అతలాకుతలం చేసింది. వేలాది కుటుంబాలు తీవ్ర నష్టాన్ని ఎదుర్కొన్నాయి. ఆ సమయంలో కూడా విజయ్ మౌనంగా ఉండలేదు. ప్రతి జిల్లా నాయకుడి ఖాతాలో నేరుగా నిధులు జమ చేసి బాధిత కుటుంబాలకు సహాయం అందేలా చర్యలు తీసుకున్నారు. ప్రకృతి విపత్తు వచ్చిన ప్రతిసారి విజయ్ మక్కల్ ఇయక్కం ముందువరుసలో కనిపించడం అప్పటికే సాధారణ విషయంగా మారిపోయింది.అయితే విజయ్ ప్రయాణం కేవలం ప్రకృతి విపత్తులకే పరిమితం కాలేదు. సమాజాన్ని కదిలించిన సంఘటనల సమయంలో కూడా ఆయన స్పందించారు. స్టెర్లైట్ వ్యతిరేక ఉద్యమంలో మరణించిన వారి కుటుంబాలకు అండగా నిలిచారు. నీట్ పరీక్ష కారణంగా వైద్య విద్య కల నెరవేరక ప్రాణాలు కోల్పోయిన విద్యార్థిని కుటుంబానికి కూడా సహాయం చేశారు. రెండు సంఘటనలు వేరు. రెండు బాధలు వేరు. కానీ విజయ్ స్పందన మాత్రం ఒకటే. బాధలో ఉన్నవారి వద్దకు వెళ్లడం. సహాయం చేయడం. పెద్దగా ప్రచారం చేసుకోకుండా తన పని తాను చేసుకోవడం.సంవత్సరాలు గడిచే కొద్దీ విజయ్ మక్కల్ ఇయక్కం విస్తరించింది. రక్తదాన శిబిరాలు, విద్యా సహాయం, విపత్తు సహాయక కార్యక్రమాలతో లక్షలాది మంది జీవితాలను తాకింది. ఒకప్పుడు అభిమాన సంఘంగా కనిపించిన వ్యవస్థ క్రమంగా ప్రజలతో అనుబంధం ఉన్న సామాజిక ఉద్యమంగా మారిపోయింది. అదే తర్వాత రాజకీయ ప్రయాణానికి పునాది వేసింది.మరోవైపు విజయ్ సినిమాలు కూడా సామాజిక అసమానతలు, ప్రభుత్వ విధానాలు, వ్యవస్థలోని లోపాలపై ప్రశ్నలు లేవనెత్తాయి. విమర్శలు వచ్చినప్పుడు కూడా ఆయన వెనక్కి తగ్గలేదు. తన వ్యక్తిత్వాన్ని, తన గుర్తింపును దాచుకునే ప్రయత్నం చేయలేదు. ఎవరు ఏమనుకున్నా తాను నమ్మిన దారిలోనే నడిచారు.ఈ రోజు విజయ్ 52వ పుట్టినరోజు సందర్భంగా అభిమానులు ఆయన విజయాలను గుర్తు చేసుకుంటున్నారు. కానీ ఆయన కథలో అసలు ప్రేరణ బాక్సాఫీస్ రికార్డుల్లో లేదు. అధికార పదవుల్లో కూడా లేదు. ఎన్నికలు కనిపించని రోజుల్లోనే ప్రజల కోసం చేసిన సేవలో ఉంది. ఒక రోజు రాజకీయ నాయకుడిగా మారాలని నిర్ణయించుకునే ముందు ప్రజల కష్టాలను అర్థం చేసుకోవాలని నిర్ణయించుకున్న మనిషి కథలో ఉంది.తెరపై హీరోగా మారడం ప్రతిభతో సాధ్యమవుతుంది. కానీ ప్రజల హృదయాల్లో హీరోగా నిలవాలంటే సేవ చేయాలి. విజయ్ కథ ఆ విషయాన్ని మరోసారి గుర్తు చేస్తోంది. అందుకే ఆయన పుట్టినరోజు కేవలం ఒక నటుడి జన్మదినం కాదు. సేవతో సంపాదించిన విశ్వాసాన్ని గుర్తు చేసుకునే రోజు..

## నేను కేసీఆర్ అంత మంచోణ్ని కాదు.. వచ్చే ఐదేళ్లు సినిమా చూపిస్తా: కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

ప్రత్యర్థులపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తాను తన తండ్రి కేసీఆర్ అంత మంచివాడిని కాదని, తమ పార్టీ కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. వర్ధన్నపేట నియోజకవర్గంలో జరిగిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. "వచ్చే ఐదేళ్లు ఏదీ మర్చిపోము. మనల్ని ఇబ్బంది పెట్టినోడిని, మనపై కేసులు పెట్టినోడిని మర్చిపోం. అదే సమయంలో మనతో నిలబడిన వాళ్లను కూడా మర్చిపోం. నేను కేసీఆర్ సారంత మంచోడినైతే కాదు. వచ్చే ఐదేళ్లు చిట్టినాయుడుకు, ఆయన బృందానికి సినిమా చూపెట్టే బాధ్యత నాది. పక్కా విడిచిపెట్టను" అని అన్నారు.కార్యకర్తలను వేధించిన వారు ఎక్కడున్నా వదలబోమని కేటీఆర్ హెచ్చరించారు. "రిటైరైనా, పారిపోయినా, సప్తసముద్రాల అవతల దాక్కున్నా.. మా కార్యకర్తలను సతాయించిన ఒక్కొక్కడినీ వెతికి తెచ్చి మీ ముందట నిలబెట్టే బాధ్యత నాది. వదిలిపెట్టే సమస్యే లేదు. ఇది ఊరికే చెప్పడం లేదు, గుర్తు పెట్టుకోండి" అని ఆయన వ్యాఖ్యానించారు.

# యువత ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని పట్టుదలతో కృషి చేయాలి

**రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి**

**మన దునియా, జూన్ 22,మంచిర్యాల జిల్లా**

యువత ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని సాధించే విధంగా పట్టుదలతో కృషి చేయాలని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. సోమవారం జిల్లాలోని మందమర్రి పట్టణంలో ఏర్పాటు చేసిన జర్మన్ భాషా శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, సింగరేణి సంస్థ మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ యువత లక్ష్యాలను ఉంచుకొని వాటిని సాధించే దిశగా పట్టుదలతో కృషి చేయాలని తెలిపారు. టామ్ కామ్ సంస్థ ద్వారా విదేశాలలో ఉపాధి అవకాశాలను కల్పించడం జరుగుతుందని, ఈ నేపథ్యంలో అభ్యర్థులు జర్మన్ భాషను ఇష్టంగా నేర్చుకోవాలని తెలిపారు. ఉద్యోగాలు పొందిన వారు తమ తల్లిదండ్రులను సంతోషంగా చూసుకోవాలని, ఇతరులకు ఆదర్శంగా నిలిచి మరింత మందికి అవకాశాలు కల్పించేలా కృషి చేయాలని తెలిపారు. విదేశాలలో స్థానిక నిబంధనల ప్రకారం నడుచుకోవాలని, పనిలో బాస్ మేనేజ్మెంట్ 70 శాతం ఉంటే పని 30 శాతం ఉంటుందని, అభ్యర్థులు నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా అనేక ఉపాధి అవకాశాలు ఉన్నాయని, జర్మనీలో నైపుణ్యం కలిగిన యువతకు భారీగా ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. జర్మనీలో వారానికి కేవలం 32 నుండి 35 గంటల పని సమయం మాత్రమే ఉంటుందని, మిగతా సమయంలో ఇతర నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. యువతలో క్రమశిక్షణ,



పట్టుదల, లక్ష్యసాధనపై దృష్టి ఉండాలని, జర్మన్ భాషను నేర్చుకోవడానికి ప్రతిరోజూ సాధన చేయాలని సూచించారు. జర్మనీలో ఉద్యోగం సాధించాలనే స్పష్టమైన లక్ష్యంతో శిక్షణ పొందితే విజయం సాధిస్తారని అన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శిక్షణ కేంద్రంలో అందిస్తున్న జర్మన్ భాషా శిక్షణను ఏకాగ్రతతో నేర్చుకోవాలని, కమ్యూనికేషన్ స్కిల్స్ అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు. భాష శిక్షణను నిదానంగా, స్పష్టంగా నేర్చుకోవాలని శిక్షణ కాలం పూర్తి అయ్యేసరికి భాషపై పట్టు సాధించాలని, నైపుణ్యం సంపాదించాలని తెలిపారు. విదేశాలలో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకుని అభివృద్ధి చెందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, శిక్షకులు, యువత, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# రాగల 3 గంటల్లో ఈ జిల్లాల్లో ఉరుములతో కూడిన వర్షం.. ఆరెంజ్ అలర్ట్ జారీ

**మన దునియా,హైదరాబాద్:జూన్ 22**

రాగల మూడు గంటల్లో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, జగిత్యాల, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, ఖమ్మం, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, మెదక్, ములుగు, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, సిద్దిపేట, సూర్యాపేట, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో తేలికపాటి ఉరుములతో కూడిన వర్షం కురుస్తుందని తెలిపింది.కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లాలో గంటకు 41-61కి.మీ. గాలి వేగంతో కూడి మోస్తరు ఉరుములతో కూడి వర్షాలు పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. ఈ మేరకు మధ్యాహ్నం ఒంటి గంటకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఈ రిపోర్టు మధ్యాహ్నం నాలుగు గంటల వరకు వర్తిస్తుందని స్పష్టం చేసింది.ఇక ఇవాళ ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లోల అక్కడక్కడ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. రేపు మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, మహబూబాబాద్, మహబూబ్ నగర్, నాగర



కర్నూల్, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఎల్లుండి ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, నల్గొండ, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. గురువారం నాడు ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.

# ప్రైవేట్ పాఠశాలల అధిక ఫీజులను నియంత్రించాలి -- ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి: బీఆర్ఎస్వీ

**ఖానాపూర్ ఆర్సి మన దునియా, జూన్;22.**

మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలలు ఇష్టానుసారంగా ఫీజులు పెంచి విద్యార్థులు, వారి తల్లిదండ్రులపై అధిక ఆర్థిక భారం మోపుతున్నాయని బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి ముత్యం సాయికృష్ణ, బీఆర్ఎస్వీ నాయకుడు ప్రశాంత్ ఆందోళన వ్యక్తం చేశారు.ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు విద్యను వ్యాపారంగా మార్చి అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని, దీనివల్ల సామాన్య మరియు మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. విద్య అనేది ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండాల్సిన హక్కు అని, దానిని వ్యాపార వస్తువుగా మార్చడం సరికాదన్నారు.అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో తాగునీరు, మరుగుదొడ్లు, ఫర్నిచర్, విద్యుత్ సౌకర్యం, తరగతి గదులు వంటి కనీస మౌలిక వసతులు లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించి, అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ సమస్యల పరిష్కారం కోసం జిల్లా విద్యాధికారి (డీఈఓ) కి వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాలలు

**అధిక పీజుల వసూలు చేస్తున్న ప్రైవేట్ సంస్థలను, అరికట్టడం లో,విద్యశాఖ అధికారుల నిర్లక్ష్యం,**

**ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చెయ్యాలి ,డీఎస్ఏ జిల్లా కన్వీనర్ ఉప్పుల శివ**

**మన దునియా ప్రతినిధి, కమలాపూర్:**




ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల ఫీజుల దోపిడీని అరికట్టడంలో విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ (డీఎస్ఏ) హనుమకొండ జిల్లా కన్వీనర్ ఉప్పుల శివ విమర్శించారు .కమలాపూర్ మండల కేంద్రంలో డీఎస్ఏ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యార్థి సంఘ కార్యకర్తల సమావేశంలో, శివ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రజాపాలన పేరుతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ప్రభుత్వ విద్యను బలోపేతం చేస్తామని హామీ ఇచ్చినా, విద్యాశాఖకు ఇప్పటికీ మంత్రి నియామకం చేయకపోవడం విచారకరమన్నారు.తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ పేరుతో ప్రభుత్వ పాఠశాలలను క్లస్టర్లుగా కుదించే ఆలోచనను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. కమలాపూర్‌లో పలు ప్రైవేట్ పాఠశాలలు నిబంధనలను ఉల్లంఘిస్తూ అధిక ఫీజులు వసూలు చేయడం, పుస్తకాలు,యూనిఫామ్,స్టేషనరీ వస్తువుల విక్రయంతో విద్యను వ్యాపారంగా మారుస్తున్నాయని ఆరోపించారు.ఫైర్ సేఫ్టీ, మౌలిక సదుపాయాలు, ఆటస్థలం వంటి కనీస సౌకర్యాలు లేకుండా పాఠశాలలు నడుస్తున్నా విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నిబంధనలు పాటించని ప్రైవేట్ విద్యాసంస్థలపై ఎంఈఓ తక్షణ చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ఎంఈఓ, డీఈఓ కార్యాలయాల ఎదుట పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో డీఎస్ఏ నాయకులు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థలతో బంగారు భవిష్యత్తు, నాశనం చేసుకోవద్దు

**తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా చదవాలి వారి కలలను,కలగానే మిగుల్చద్దు,**

**యువత చదువుపై ఏకగ్రత పెంచుకోవాలి, హుజురాబాద్ ఏ సి పి మాధవి**

**మన దునియా హుజురాబాద్ నియోజకవర్గం**




మత్తు పదార్థాలు వాడిన ప్రతి ఒక్కరి జీవితాన్ని నాశనం చేస్తాయని హుజురాబాద్ ఏసిపి మాధవి అన్నారు. కరీంనగర్ జిల్లా సిపి గౌస్ ఆలం ఆదేశాల మేరకు సోమవారం హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన మత్తు పదార్థాల అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు బానిసై తమ బంగారు భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై ఎన్నో ఆశలు పెట్టుకొని చదివిస్తారని వారి ఆశయాలకు అనుగుణంగా చదివి ప్రయోజకులు కావాలని అన్నారు. మత్తు పదార్థాల వాడకం వల్ల సంఘ విద్రోహ చర్యలకు పాల్పడే అవకాశం ఉంటుందని అన్నారు. ప్రతి విద్యార్థి తమ జీవితంలో ఒక గొప్ప ఆశయాన్ని ఏర్పాటు చేసుకొని దానికి అనుగుణంగా చదవాలని అన్నారు. విద్యార్థులు చదువుపై ఏకాగ్రత పెంచుకోవాలని అన్నారు. విద్యార్థులు చదువుకునే విద్యాసంస్థల వద్ద పరిసర ప్రాంతాల్లో మత్తు పదార్థాలు వాడకం కనిపిస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని అన్నారు. వత్తు పదార్థాలకు దూరంగా ఉండి చదువుకు దగ్గరగా ఉంటే వృద్ధిలోకి వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ కరుణాకర్ తో పాటు కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# జీవో నెంబర్ 42 కి విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు

**ప్రైవేట్ పాఠశాలల పైన చర్యలు తీసుకోవాలి**

**మన దునియా హుజురాబాద్ నియోజకవర్గం**




జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రైవేట్ పాఠశాలలు జీవో నెంబర్ 42 కి విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తూ ప్రభుత్వ నియమ నిబంధనలను తుంగలో తొక్కి వారి ఇష్టా రాజ్యాంగ వ్యవహరిస్తున్నారని ఆల్ ఇండియా స్టూడెంట్ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమ్మ వెంకటేష్ మండల విద్యాధికారికి వినతి పత్రం అందజేసారు. అనంతరం మాట్లాడుతూ. నేడు ప్రైవేట్ పాఠశాలలో ఐఐటి మెడికల్ ఫౌండేషన్ కర్న్యులం ఆక్టివిటీస్ పేరిట విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తూ వారి రక్తాన్ని జలగల పిలుస్తున్నారని, అధిక ఫీజుల దోపిడీ మీద ఉన్న ఆలోచన విద్యార్థుల భవిష్యత్తు మీద లేకుండా పోయిందని, విద్యదానం చేయాల్సినటువంటి విద్యా సంస్థలు విద్యార్థుల పాలిట శాపంగా మారి వేలాది రూపాయల ఫీజులను దండుకుంటున్నారని నేడు ప్రైవేట్ విద్యా సంస్థలు డబ్బుల మీద ఉన్నటువంటి వ్యామోహం విద్యార్థుల భవిష్యత్తు మీద లేకుండా పోయింది ప్రతి విద్య సంవత్సరం విద్యార్థుల మార్కుల పాస్ పర్సంటేజ్ లో మాత్రం విద్యాసంస్థలు పూర్తిస్థాయిలో విఫలమవుతున్నాయి. అధిక ఫీజుల దోపిడీ మీద ఉన్నటువంటి ఆలోచన , విద్యార్థుల భవిష్యత్తును ఆలోచించకుండా అధిక ఫీజుల దోపిడికి పాల్పడుతున్నటువంటి పలు ప్రైవేట్ పాఠశాల పైన ఎంక్వయిరీ చేసి శాఖ పరమైనటువంటి చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది అని వెంకటేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల అధ్యక్షుడు గడ్డం సత్య విష్ణు, వరుణ్, కర్మల, సాయిచరణ్, సాయికుమార్, వినయ్, తదితరులు పాల్గొన్నారు

మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

## వడదెబ్బతో మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి యంగ్ స్టార్స్ యూత్ ఆర్థిక సాయం

**జన్నారం,జూన్ 22,(మన దునియా న్యూస్)**



వడదెబ్బతో మృతి చెందిన మండలంలోని కామన్‌పల్లి గ్రామానికి చెందిన జునుగురు భీమలింగు కుటుంబానికి సోమవారం యంగ్ స్టార్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు మానవత్వాన్ని చాటుకున్నారు.బాధిత కుటుంబానికి రూ.5,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా యూత్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ..భీమలింగు అకాల మరణం ఆ కుటుంబానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు.వారి కుటుంబానికి తమ వంతు సహాయంగా ఈ మొత్తాన్ని అందించినట్లు తెలిపారు.భవిష్యత్తులోనూ ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలకు ముందుంటామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యంగ్ స్టార్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు కామెర గంగన్న,గడ్డి చంద్రశేఖర్,జునుగురు రాకేష్,జునుగురు మహేష్,జునుగురు చంద్రశేఖర్,జునుగురు శ్రీనివాస్,కామెర భానేశ్ మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## తమిళ, సి ఏం, దళపతి విజయ్ జన్మదిన వేడుకలు, నిర్వహించిన అభిమానులు

**మన దునియా ప్రతినిధి, కమలాపూర్**




హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో సోమవారం దళపతి విజయ్ జన్మదిన వేడుకలను అభిమాని శనిగరపు రోహిత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ సర్కిల్‌లో కేక్ కట్ చేసి, అనంతరం పండ్ల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా శనిగరపు రోహిత్ మాట్లాడుతూ, దళపతి విజయ్ అంబేద్కర్ ఆశయాలను అనుసరిస్తూ ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న నాయకుడని అన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు, త్యాగాలు చిరస్మరణీయమని, ఆయన ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.అంబేద్కర్ విగ్రహాల రక్షణకు కఠిన చర్యలు తీసుకోవాలని, దేశవ్యాప్తంగా అలాంటి చట్టాలను అమలు చేయాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. రాజకీయాలకు అతీతంగా ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందని తెలిపారు.

## రెండు కుటుంబాలని కుదిపేసిన రోడ్డు ప్రమాదాలు

**వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో రెండు యువజంటల దుర్మరణం**
**మన దునియా,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:జూన్ 22**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని వెంకటేశ్వర కాలనీలో భార్య సంధ్య(22), పెద్ద కొడుకు రుత్విక్(7), మోక్షిత్(2)లతో కలిసి నివాసం ఉంటున్న సాయిప్రకాశ్(25) అనే వ్యక్తి ఇటీవల తండ్రి మరణించగా, తల్లి జ్యోతి, భార్య సంధ్య, చిన్న కొడుకు మోక్షిత్‌లతో కలిసి హైదరాబాద్ నుండి ములకలపల్లిలోని బంధువుల ఇంటికి నిద్ర చేసేందుకు వెళ్ళిన సాయిప్రకాశ్‌బంధువుల ఇంటి నుండి తిరిగి వస్తుండగా, అదుపుతప్పి మాధారం అటవీ ప్రాంతంలో చెట్టును ఢీకొని సాయిప్రకాశ్, సంధ్య, మోక్షిత్ అక్కడికక్కడే మృతిచెందగా, తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తల్లి జ్యోతిమరోవైపు 8 నెలలు క్రితం ప్రేమ వివాహం చేసుకుని సిద్దిపేట జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన మరో యువజంటహైదరాబాద్‌లో ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ ముంబైకి చెందిన దీక్షిత(25) అనే యువతిని ఎనిమిది నెలల క్రితం ప్రేమ వివాహం చేసుకున్న మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన మహేందర్(28) అనే యువకుడుభార్యతో కలిసి హైదరాబాద్ నుండి బండిపై స్వగ్రామానికి వెళ్తుండగా సిద్దిపేట జిల్లా కుకునూరుపల్లి మండలం లకుడారం వద్ద ముందు వెళ్తూ ఒక్కసారిగా సడన్ బ్రేక్ వేసిన ట్రాక్టర్‌ను బలంగా ఢీకొట్టిన మహేందర్ ట్రాక్టర్ వెనుక భాగంలో ఉన్న కేజ్ వీల్స్ తగిలి మహేందర్ అక్కడికక్కడే మృతిచెందగా, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించిన దీక్షిత

## డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి -- విద్యార్థులకు అవగాహన కార్యక్రమం







**ఖానాపూర్ ఆర్సి మన దునియా, జన్నారం, జూన్ 22:**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో డ్రగ్స్ నిర్మూలన లక్ష్యంగా చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా, పోలీస్ కమిషనర్ శ్రీ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు, మంచిర్యాల డీసీపీ శ్రీ భాస్కర్ మరియు ఇతర ఉన్నతాధికారుల సూచనలతో జన్నారం ఎస్సై జి. ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో ఇంధన్‌పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం డ్రగ్స్ రహిత అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ జి. శ్రీనివాస్ మరియు పోలీసు సిబ్బంది విద్యార్థులకు డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక దుష్పరిణామాల గురించి వివరించారు. యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు.అలాగే విద్యార్థులతో "సే టు నో డ్రగ్స్" ప్రతిజ్ఞ చేయించి, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేందర్, పీటీ ఉపాధ్యాయులు తిరుపతి, ఇతర ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది మరియు సుమారు 100 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ. చతిస్గడ్ సరిహద్దు ప్రాంతమైన టేకులగూడెం బిరమయ్య గుట్ట అటవీ ప్రాంతంలో అదుపుతప్పి పడిపోయిన కంటైనర్







**ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు**

**మన దునియా, వాజేడు ,జూన్ 22**

ములుగు జిల్లా వాజేడు మండలం టేకులగూడెం గ్రామపంచాయతీ అటవీ ప్రాంతమైన లోటపెట్ట గండి బిరమయ్య గుట్ట సరిహద్దు మరియు తెలంగాణ సరిహద్దు ప్రాంతమైన అటవీ ప్రాంతంలో భారీ కంటైనర్ అదుపుతప్పి పల్టీ కొట్టినా ది భారీ కంటైనర్ టర్నింగ్ ప్రాంతం కావడంతో హెవీ లోడ్ తో ఉండడంతో ఒకేసారిగా బ్రేక్ కొట్టడంతో కంటైనర్ అదుపు తప్పి సైడ్ పల్టి కొట్టినదని తెలిపారు ఈ కంటైనర్ లో ఉన్న డ్రైవరు క్లీనరు ప్రాణాపాయం నుండి తప్పించుకున్నారు ఈకంటేనర్ లో భారీ ఇనప కడ్డీ లాంటి వస్తువులు ఉండటంతో టర్నింగ్ లో భారీ కంటైనర్ కటింగ్ కాకపోవడంతో పల్టీ కొట్టిందని అన్నారు తరసు హైవే మీద కంటైనర్లు పట్టి కొట్టడం సహజంగా మారిపోయింది కంటైనర్స్ ఓవర్ లోడ్ తో రావటం వలన ఈ ప్రమాదాలు జరుగుతాయని జరుగుతున్నాయని ప్రజలు అంటున్నారు.



## భూపాలపల్లి జిల్లా చెల్పూర్ ఆర్టీఓ కార్యాలయం సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం -- జిల్లా రవాణా అధికారి మృతి

**మన దునియా,భూపాలపల్లి జిల్లా చెల్పూర్:జూన్ 22**

ఉదయం సుమారు 09:30 గంటల సమయంలో భూపాలపల్లి జిల్లా చెల్పూర్‌లోని ఆర్టీఓ కార్యాలయం సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.మార్ల్ ట్రాన్స్‌పోర్ట్‌కు చెందిన బొగ్గు లోడ్‌తో వెళ్తున్న లారీ (టీఎస్22బి2687)ను మహ్మద్ తస్లీమ్ నడుపుతూ జెన్‌కో వైపు వెళు_ండగా, జిల్లా రవాణా అధికారి వెంకన్న తమ వాహనం (టీఎస్03ఖీ+3339) నుండి దిగి, ఆర్టీఓ కార్యాలయ ప్రాంగణంలోకి సీజ్ చేసిన హార్వెస్టర్ వాహనాన్ని ప్రవేశపెట్టేందుకు రోడ్డుపై వాహనాల రాకపోకలను నియంత్రించే ప్రయత్నం చేస్తున్నారు.ఈ క్రమంలో లారీ డ్రైవర్ నిర్లక్ష్యంగా,అతివేగంగా వాహనాన్ని నడుపుతూ డీటీఓ గారిని ఢీకొనడంతో ఆయనకు తీవ్ర గాయాలయ్యాయి.వెంటనే అక్కడికక్కడే మృతి చెందినట్లు నిర్ధారించబడింది.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించడం జరిగింది . ప్రమాదానికి కారణమైన లారీని స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తుచేస్తున్నాము. లారీ డ్రైవర్ మద్యం సేవించి ఉన్నాడా లేదా అనే అంశంతో పాటు ప్రమాదానికి దారితీసిన ఇతర కారణాలపై కూడా అన్ని కోణాల్లో విచారణ కొనసాగుతోంది. జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ సంఘటనపై సమగ్ర దర్యాప్తు చేపట్టి, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలపడం జరిగింది.



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

జూన్ । మంగళవారం । 23 । 2026



# ప్రైవేట్ పాఠశాలలో జర్నలిస్ట్ పిల్లలకు ఫీజుల రాయితీ





**కార్మిక గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి**

**మన దునియా, జూన్ 22 మంచిర్యాల జిల్లా**

మందమర్రి ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నికైన సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను అభినందించిన మంత్రి, జర్నలిస్టుల సమస్యలు, సంక్షేమానికి సంబంధించిన పలు అంశాలపై వారితో చర్చించారు.ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడు జీ చందర్, ప్రధాన కార్యదర్శి ఎండి సలాముద్దీన్, కోశాధికారి సకినాల శంకర్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. 45 సంవత్సరాలు దాటిన అనేక మంది జర్నలిస్టులు ప్రస్తుతం నిరుద్యోగులుగా ఉన్నారని, వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. అలాగే 20 మందికి పైగా జర్నలిస్టులు డబుల్ బెడ్రూమ్ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ లబ్ధి పొందలేదని, అర్హులైన వారికి ఇళ్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.కొంతమంది విలేకరులు సింగరేణి క్వార్టర్లలో నివాసం ఉంటున్నందున వారికి శాశ్వత గృహ వసతి కల్పించాలని కోరారు. వృత్తిలో కొనసాగుతున్న పలువురు జర్నలిస్టులకు ఇప్పటికీ అక్రిడిటేషన్లు లేవని, వాటి మంజూరుకు చర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు. ప్రైవేట్ పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు ఫీజుల రాయితీ కల్పించాలని కూడా కోరారు.అదేవిధంగా ప్రెస్ క్లబ్‌కు ఫర్నిచర్, టెలివిజన్, వాటర్ ప్యూరిఫైయర్ వంటి మౌలిక వసతులు అందించడంతో పాటు క్లబ్ ఆవరణలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్ఠించేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. క్లబ్ అభివృద్ధికి విశాఖ ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిధులు అందేలా చూడాలని కోరారు.ఇరవై సంవత్సరాలకు పైగా జర్నలిజం వృత్తిలో కొనసాగుతున్నప్పటికీ అనేక మంది జర్నలిస్టులకు ఎలాంటి ప్రభుత్వ ప్రయోజనాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వైట్ రేషన్ కార్డు కలిగిన నిరుపేద జర్నలిస్టు కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ప్రత్యేక ప్రాధాన్యత కల్పించాలని కోరారు.జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి వివేక్ వెంకటస్వామి హామీ ఇచ్చినట్లు ప్రెస్ క్లబ్ ప్రతినిధులు తెలిపారు.ఈ కార్యక్రమానికి మందమర్రి తహసీల్దార్ సతీష్, మున్సిపల్ కమిషనర్ రాజలింగు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారిద్దరినీ ప్రెస్ క్లబ్ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటాలను అందజేశారు. అనంతరం మంత్రి వివేక్ వెంకటస్వామిని కూడా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. మంత్రి దంపతుల ఫొటోను ప్రత్యేకంగా రూపొందించి జ్ఞాపికగా అందజేయగా, మంత్రి ఆనందం వ్యక్తం చేస్తూ నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమం లో ప్రెస్ క్లబ్ సభ్యులందరు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ డే లో వినతి పత్రం అందజేస్తున్న ప్రజా పోరాటాల సమితి అధ్యక్షుడు ముత్యబోయిన మహేందర్ గార రవికుమార్







**మన దునియా, వాజేడు ,జూన్ 22**

ములుగు జిల్లా వాజేడు మండలంలోని ధర్మారం నుండి చెరుకూరు రోడ్డు నిర్మాణం చేపట్టే అంతవరకు ధర్మవరం గ్రామంలో నిర్వహిస్తున్న ఇసుక కోరి నిలిపివేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది అనంతరం ప్రజా పోరాటాల సమితి అధ్యక్షులు ముత్య బొయిన మహేందర్ మాట్లాడుతూ గత కొద్ది సంవత్సరాలుగా ఇసుక కోరీ వల్ల రోడ్డు చాలా దెబ్బతిని గుంతల మయంగా మారింది అనేక ప్రమాదాలు అనేకమంది మృత్యువాత పడ్డారు అంబులెన్సు సైతం త్రోవని ఇవ్వని పరిస్థితులు ఏర్పడ్డాయి అని అన్నారు ప్రభుత్వం రోడ్డు నిర్మాణం ఏర్పాటు చేయకుండా ప్రజల ప్రాణాలపై సిద్దసిద్ధి లేకుండా ఇసుక ర్యాంపులకి అనుమతి ఇవ్వటం చాలా బాధాకరమని అన్నారు రోడ్డు నిర్మాణం ఏర్పాటు చేయకుండా ఇలాంటి పరిణామాలు జరిగితే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు అనంతరం ములుగు జిల్లా విద్యాశాఖ అధికారిని కలిసి వాజేడు మండలో పాఠశాలలో త్రాగునీటి సదుపాయం మినరల్ వాటర్ సదుపాయం ఏర్పాటు చేయాలని ప్రహరీ గోడలు లేక పాఠశాలల్లో పశువులు గేదెలు ప్రవేశించి పాఠశాలలను రక్షణ లేకుండా ఉన్నాయని అదేవిధంగా శిధిలా వ్యవస్థ అయినా భవనాలు తొలగించాలని మరియు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు తీర్చిదిద్దాలని చెప్పడం జరిగింది దీనిపై సానుకూలంగా స్పందించిన జిల్లా విద్యాశాఖ అధికారి తగు చర్యలు తీసుకుంటానని పాఠశాలలో ఎటువంటి సమస్యలు వచ్చిన నాకు తెలియజేయండి అని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో ముత్యబొయిన మహేందర్ గారా రవికుమార్ గగ్గూరు నాగేంద్రబాబు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# పిల్లల్లో జింక్ లోపం నష్టాలు...

ప్రతి తల్లిదండ్రులకి వారి పిల్లలే ఒక ప్రపంచంగా భావిస్తూ, వారు పడిన కష్టం వారి పిల్లలు పడకూడదు అంటు,వారికి ఏమి ఇష్టమైతే ఆట వస్తువులు కొనివ్వడం,ఇష్టమైన ఆహారాలను అతిగా ఇవ్వడం, సరైన క్రమశిక్షణలో పెట్టకపోవడం వంటి వాటి వల్ల సమాజానికి ఎంత హాని కలుగుతుందో అంతే మోతాదులో వారి ఆరోగ్యం కూడా దెబ్బతింటుందని గ్రహించలేకపోతున్నారు. పిల్లలకు పోషకాహార లోపాలలో తలెత్తడం వాళ్ళ వారి ఆరోగ్యం రోజురోజుకి క్షీణిస్తోందని వైద్య నిపుణులు కూడా హెచ్చరిస్తూ ఉన్నారు.మరి ముఖ్యంగా 10 మందిలో 6 మంది పిల్లలు జింక్ లోపాలతో బాధపడుతున్నారని,దాని వల్ల చాలా అనారోగ్యాలు కలుగుతాయని హెచ్చరిస్తున్నారు కూడా. రోగనిరోధక వ్యవస్థ దెబ్బ తినడం. : పిల్లలు తినే ఆహారాల్లో జింకు లోపం వల్ల,రోగాలకు కారణమైన బ్యాక్టీరియా మరియు ఫంగస్ తో సైనికుడిలా పోరాడే రోగనిరోధక వ్యవస్థ దెబ్బతింటుందని చాలా పరిశోదనాల్లో కూడా తేలింది.కావున ఇమ్యూన్ సిస్టమ్ సరిగా పని చేసేందుకు జింక్ అధికంగా ఉన్న గుమ్మడి కాయ,గుమ్మడి గింజలు,బాదాం,పాలు, అరటిపండు వంటి ఆహారాలను అధికంగా ఇవ్వడం అలవాటు చేయండి. బ్లడ్ క్లాటింగ్ అవకపోవడం..: పిల్లలు తరుచూ దెబ్బలు తగిలించుకుంటూనే ఉంటారు.కొంతమందికి బ్లడ్ కొంతసేపు వచ్చి,గాయం దగ్గర బ్లడ్ క్లాట్ అవుతుంది.కానీ జింక్ లోపం కలవారికి బ్లడ్ గడ్డ కట్టకుండా,దారాలంగా రక్తం వస్తూనే ఉంటుంది. రక్తహీనత ఏర్పడే



అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. కావున పిల్లలకు బ్లడ్ క్లాటింగ్ సక్రమంగా జరగాలంటే జింకు ఉన్న ఆహారాలు ఎక్కువగా ఇవ్వడం చాలా అవసరం.

# డ్రగ్స్ వద్దు.. ఫ్యూచర్ ముద్దు

**సూర్యాపేట జయ కాలేజీ విద్యార్థులకు సీఐ వెంకటయ్య అవగాహన సదస్సు**

**మన దునియా,సూర్యాపేట జూన్: 22**




అంతర్జాతీయ మత్తుపదార్థాల వ్యతిరేక దినోత్సవం జూన్ 26 సందర్భంగా సూర్యాపేటలో డ్రగ్స్ నిర్మూలనపై పోలీసులు ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు 60 ఫీట్ల రోడ్డులోని జయ జూనియర్ కళాశాలలో పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన పట్టణ సీఐ వెంకటయ్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. "విద్యార్థి దశ నుంచే గంజాయి, డ్రగ్స్ వంటి మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి. జీవితాలను నాశనం చేసే వ్యసనాల బారిన పడొద్దు. చదువు, క్రీడలపైనే దృష్టి సారించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి" అని పిలుపునిచ్చారు.గంజాయి, డ్రగ్స్ వాడకం వల్ల కలిగే శారీరక, మానసిక నష్టాలను, విక్రయం, రవాణా చేస్తే ఎదురయ్యే కఠిన శిక్షలను ఆయన వివరించారు. మండల పరిధిలో వారం రోజులపాటు డ్రగ్స్ నిర్మూలన అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.ఎవరైనా మత్తుపదార్థాలు విక్రయిస్తున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100, 112కు లేదా తెలంగాణ రాష్ట్ర ఈగల్ పోలీస్ టోల్ ఫ్రీ నంబర్ 1908కు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు రహస్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 'యాంటీ డ్రగ్స్ సోల్జర్' సెల్ఫీ స్టిక్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. "మేము సైతం మాదకద్రవ్యాల నిర్మూలన సైనికులుగా ఉంటాం" అని విద్యార్థులు సెల్ఫీ స్టిక్ వద్ద ఫోటోలు దిగి, పేర్లు నమోదు చేసుకున్నారు. మత్తుపదార్థాల రహిత సమాజ స్థాపనకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, పోలీస్ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కార్పొరేట్ స్కూళ్ల దోపిడీకి చెక్ పెట్టండి

**ఫీజు నియంత్రణ చట్టం తేవాలని కలెక్టర్‌కు విద్యార్థి జన సమితి వినతి**

**లక్షల ఫీజులు.. అప్పులపాలవుతున్న తల్లిదండ్రులు: వినయ్ గౌడ్ ఆవేదన**

**మన దునియా,సూర్యాపేట:జూన్ 22**



రాష్ట్రంలో కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికట్టేందుకు వెంటనే ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ విద్యార్థి జన సమితి ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.జిల్లా అధ్యక్షుడు బొమ్మగాని వినయ్ గౌడ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వినయ్ గౌడ్ మాట్లాడుతూ "రాష్ట్రంలో ప్రైవేట్ కార్పొరేట్ స్కూళ్లు, కళాశాలలు విద్యను వ్యాపారంగా మార్చి తల్లిదండ్రులను దోపిడీ చేస్తున్నాయి. విద్య అందరికీ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం పదేపదే హామీలు ఇస్తున్నప్పటికీ, అవి కేవలం ప్రకటనలకే పరిమితమవుతున్నాయి" అని మండిపడ్డారు."మధ్యతరగతి, పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం రోజురోజుకూ భారంగా మారుతోంది. ప్రభుత్వ నిబంధనలను పట్టించుకోకుండా లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తున్నా వారిపై కఠిన చర్యలు లేకపోవడం దురదృష్టకరం" అని ఆవేదన వ్యక్తం చేశారు.అధిక ఫీజుల భారం వల్ల వేలాది మంది తల్లిదండ్రులు అప్పుల పాలవుతుండగా, విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని తెలిపారు. ఫీజులు, పుస్తకాలు, యూనిఫాంలు, హాస్టల్ మరియు ఇతర పేర్లతో భారీగా డబ్బులు వసూలు చేస్తూ విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్నారని ఆరోపించారు.అధిక ఫీజులు వసూలు చేస్తున్న సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని, తక్షణమే ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి జన సమితి నాయకులు దినేష్ నాయక్, ఈశ్వర్ సింగ్, వరుణ్, హర్ష రింగు, మహేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మైనింగ్ రద్దు చేయాలని కలెక్టర్‌కు ఫిర్యాదు

**మన దునియా,హనుమకొండ జిల్లా నడికూడ,కంఠాత్మకూర్:జూన్ 22**





హనుమకొండ జిల్లా నడికూడ మండలంలోని కంఠాత్మకూర్ గ్రామ పరిధిలో ఉన్న చాకలి గుట్ట/మాటు నాల వద్ద జరుగుతున్న అక్రమ మైనింగ్‌ను తక్షణమే నిలిపివేసి రద్దు చేయాలని గ్రామ రజక సంఘ సభ్యులు, స్థానిక రైతులతో కలిసి గ్రామ సర్పంచ్ కొంగంటి తిరుపతి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అక్రమ మైనింగ్ కారణంగా గ్రామ పరిసర ప్రాంతాల్లో పర్యావరణానికి నష్టం వాటిల్లడంతో పాటు వ్యవసాయ భూములు, సహజ వనరులు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మైనింగ్ కార్యకలాపాల వల్ల భూగర్భ జలాలపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని, గ్రామ ప్రజల జీవనాధారమైన వ్యవసాయం ప్రమాదంలో పడుతోందని పేర్కొన్నారు.వినతిపత్రాన్ని స్వీకరించిన జిల్లా కలెక్టర్ సమస్యపై పూర్తి స్థాయి విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ విషయాన్ని మైనింగ్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లామని, త్వరలోనే సంబంధిత అధికారులు స్థలాన్ని పరిశీలించి నివేదిక సమర్పిస్తారని తెలిపారు. అక్రమ మైనింగ్‌ను అరికట్టి గ్రామ ప్రజల ప్రయోజనాలను కాపాడాలని రజక సంఘ సభ్యులు, రైతులు మరియు గ్రామస్తులు జిల్లా యంత్రాంగాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, రైతులు, రజక సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

## రంగారెడ్డి జిల్లాలో పేలుడు.. కార్మికుడి మృతి



**మన దునియా,రంగారెడ్డి జిల్లా, బడంగ్‌పేట్:జూన్ 22**

రంగారెడ్డి జిల్లాలోని బడంగ్‌పేట్ ప్రాంతంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. ప్రమాదవశాత్తూ పేలుడు సంబవించడంతో ఓ కార్మికుడు అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

డెకరేషన్ గోదాంలో పనిచేస్తున్న కార్మికుడు..

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోని మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ప్రమాదం జరిగింది. మృతుడిని పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతాకు చెందిన అనూప్ ప్రధాన్‌గా (43) గుర్తించారు. జీవనోపాధి కోసం మూడు రోజుల క్రితమే ఆయన బడంగ్‌పేట్‌కు వచ్చి ఓ డెకరేషన్ గోదాంలో కార్మికుడిగా పనిచేస్తున్నాడు. ఈ ఘటన జరిగిన సమయంలో అనూప్ ప్రధాన్ చెత్త కుప్ప సమీపంలో ఉన్నాడు. ఆ సమయంలో చెత్తలో ఉన్న గుర్తుతెలియని పదార్థం ఒక్కసారిగా భారీ శబ్దంతో పేలింది. పేలుడు తీవ్రత చాలా ఎక్కువగా ఉండటంతో అనూప్ ప్రధాన్ తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు.

50 మీటర్ల దూరం వరకు ఎగిరిపడ్డా మృతుడి శరీర భాగాలు..

పేలుడు ప్రభావం తీవ్రంగా ఉండటంతో మృతుడి శరీర భాగాలు సుమారు 50 మీటర్ల దూరం వరకు ఎగిరిపడ్డాయి. చేతులు, కాళ్లు తునాతునకలైపోవడంతో ఘటన స్థలం భయానకంగా మారింది. ఈ దృశ్యాలను చూసిన స్థానికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న వెంటనే మీర్‌పేట్ పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ఘటన స్థలంలో ఆధారాలు సేకరించిన పోలీసులు పేలుడుకు కారణమైన పదార్థం ఏమిటన్న దానిపై దర్యాప్తు చేస్తున్నారు. ప్రస్తుతం పేలుడు ప్రమాదవశాత్తూ జరిగిందా, లేక చెత్త కుప్పలో పేలుడు పదార్థం ఉండటమే కారణమా అనే కోణాల్లో విచారణ చేపట్టారు. అవసరమైతే బాంబ్ స్క్వాడ్, ఫోరెన్సిక్ నిపుణుల సహాయంతో మరిన్ని వివరాలు సేకరించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. పేలుడుకు సంబంధించిన పూర్తి వివరాలు ఫోరెన్సిక్ నివేదిక అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉంది..

## కిడ్నీలో రాళ్లు తొలగిపోతాయా?

కిడ్నీలో రాళ్లుంటే బీరు తాగితే కరిగిపోతాయని కొన్ని సార్లు వింటుంటాం. ఇది ఎంత వరకు నిజం. బీర్ రాళ్లను కరిగిస్తుందా, రాళ్ళను పగొలగొట్టి వాటిని బయటకు పంపుతుందా? కానీ ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఇది అతిపెద్ద అపోహ. కిడ్నీ మన శరీరంలో చాలా ముఖ్యమైన భాగం. ఇది మన శరీరంలోని టాక్సిన్స్‌ని తొలగించడానికి పని చేస్తుంది. కిడ్నీలో రాళ్ల వల్ల నొప్పి వస్తోందని, చాలా మంది ఆ రాళ్లను తొలగించుకోవడానికి బీరు తాగడం ప్రారంభిస్తారు. ఇప్పుడు బీర్ తాగడం వల్ల కిడ్నీలో రాళ్ల సమస్య తీరుతుందా అనే ప్రశ్న తలెత్తుతోంది. మరి ఈ విషయంలో అసలు నిజం ఏంటో ఇక్కడ తెలుసుకుందాం. ఇది కేవలం అపోహ మాత్రమేనని నిపుణులు చెబుతున్నారు. దీనికి సంబంధించి శాస్త్రీయ ఆధారం లేదు. అధ్యయనం ప్రకారం, బీర్ ఒక ఆల్కహాలిక్ డ్రింక్. ఇది ఒక మూత్రవిసర్జన, దీనిని తాగినప్పుడు సాధారణం కంటే ఎక్కువ మూత్రం ఉత్పత్తి అవుతుంది, ఇది చిన్న రాళ్లను బయటకు తీయడంలో సహాయపడుతుంది, అయితే ఇది ఇప్పటివరకు ఏ అధ్యయనంలో నిరూపించబడలేదు, అందుకే డాక్టర్ రోగికి బీర్ తాగమని సలహా ఇవ్వడు. సిఫార్సు చేయబడదు. రోగి కిడ్నీలో రాళ్ళను తొలగించడానికి ప్రయత్నిస్తున్నప్పుడు బీర్ తాగడం ప్రారంభిస్తే, దాని పర్యవసానాలు తీవ్రంగా ఉండవచ్చు, అది వ్యసనానికి గురయ్యే ప్రమాదాన్ని పెంచుతుంది, అయితే ఎక్కువ బీర్ తాగడం వల్ల మీ శరీరంపై ప్రతికూల ప్రభావం చూపే డీహైడ్రేషన్ కూడా వస్తుంది, మీ మూత్రపిండాలు దెబ్బతింటాయి. అయితే, మద్యం ఏ సందర్భంలోనైనా హానికరం. రెగ్యులర్ బీర్ తాగేవారిలో ఆక్సలేట్ కిడ్నీలో రాళ్లు ఏర్పడే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. రక్తాన్ని శుద్ధి చేయడం, మూత్రాన్ని వడపోత చేయడం, తద్వారా వ్యర్థాలను బయటకు నెట్టివేయడం కిడ్నీల పని, అయితే ఆహారంలో క్యాల్షియం, పొటాషియం, మినరల్స్ అధికంగా ఉండటం వల్ల కిడ్నీల నుంచి వ్యర్థ పదార్థాలు పూర్తిగా తొలగిపోవు. తరువాత, ఈ వ్యర్థ పదార్థాలు క్రమంగా పేరుకుపోతాయి మరియు రాళ్ల రూపాన్ని తీసుకుంటాయి, దీనిని వైద్య భాషలో కిడ్నీ స్టోన్ అంటారు.

## వెల్లుల్లి పరిమితి దాటి తింటే అనారోగ్య సమస్యలు తప్పవు

వెల్లుల్లిని ఆయుర్వేదం ప్రకారం సర్వ రోగ నివారిణిగా పిలుస్తారు. ముఖ్యంగా వెల్లుల్లి లేకుండా ఏ భారతీయ వంటకం ఉండదంటే అతిశయోక్తి కానేకాదు. వెల్లుల్లి కేవలం రుచి కోసమే కాకుండా..ఆరోగ్యపరంగా కూడా చాలా లాభదాయకం. ప్రతి భారతీయుని కిచెన్‌లో తప్పకుండా లభించే పదార్థం వెల్లుల్లి, సాధారణంగా వెల్లుల్లిని తాలింపు కోసం లేదా వంటల రుచి కోసం ఉపయోగిస్తుంటారు. అయితే అంతకుమించిన ఆరోగ్య ప్రయోజనాలు వెల్లుల్లిలో దాగున్నాయి. అందుకే తల్లి చేసే మేలు వెల్లుల్లి కూడా చేయదంటారు. కానీ వెల్లుల్లిని మోతాదుకు మించి తినకూడదంటారు. పరిమితి దాటితే వెల్లుల్లితో అనర్థాలే ఎక్కువ. ఆ వివరాలు మీ కోసం..వెల్లుల్లిని ఆయుర్వేద శాస్త్రంలో ఆరోగ్య ఖజానాగా పిలుస్తారు. ఎందుకంటే వెల్లుల్లిలోని పోషక పదార్థాలు చాలా ఎక్కువ. ఇందులో విటమిన్ బి1, కాల్షియం, కాపర్, పొటాషియం, ఫాస్ఫరస్, ఐరన్ వంటి న్యూట్రియంట్లు ఉన్నాయి. అయితే మోతాదు దాటకూడదు. వెల్లుల్లి మోతాదు దాటి తినడం వల్ల ఛాతీలో మంట సమస్య ఏర్పడుతుంది. దీనికి కారణం వెల్లుల్లిలో ఎసిడిక్ కాంపౌండ్ ఎక్కువగా ఉండటం. ఈ మంట చాలా సందర్భాల్లో భరించలేకుండా ఉంటుంది.వెల్లుల్లితో రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. అందుకే లో బీపీ రోగులు వెల్లుల్లి తీసుకోకూడదు. వెల్లుల్లి అతిగా తీసుకుంటే హైపర్ టెన్షన్ సమస్య ఏర్పడవచ్చు. శరీరంలో విపరీతమైన అలసట ఉంటుంది. వెల్లుల్లి స్వభావం వేడి చేసేది కావడంతో వేసవిలో వెల్లుల్లికి దూరంగా ఉండాలి. చలి సంబంధిత సమస్యలున్నప్పుడు వెల్లుల్లి తినడం చాలామందికి అలవాటు. ఆరోగ్యానికి ఎంతమంచిదైనా సరే రోజుకు 1-2 రెమ్మలకు మించి తినకూడదు. అదే పనిగా వెల్లుల్లి తింటే నోటి దుర్వాసన కూడా వస్తుంది.

# పేదలకు మంచి చేస్తే విమర్శలా





**పాలన చేతకాక అసత్య ఆరోపణలా**

**ఖబర్దార్ నాయిని రాజేందర్ రెడ్డి..**

**మన దునియా,వరంగల్ పశ్చిమ:జూన్ 22**


బీఆర్ఎస్ పార్టీ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ 4వ డివిజన్ మాజీ అధ్యక్షులు డా.కంజర్ల మనోజ్ కుమార్ భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయం బాలసముద్రం నందు సోమవారం రోజున ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి నిన్న నిర్వహించిన మీడియా సమావేశంలో బీఆర్ఎస్ పార్టీపై చేసిన వ్యాఖ్యలకు బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా స్పందించారు.పేదల విద్య కోసం సొంత నిధులతో సాయం చేసిన మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు దుగ్గంపూడి రంజిత్ రెడ్డి పై విమర్శలు తగదు అని అన్నారు పేద విద్యార్థులను చదివి పిస్తే ఎందుకు అంత కడుపు మంట నాయినిలినీకు దమ్ముంటే ఒక 100 మంది ని చదివించు, అధికారం శాశ్వతం కాదు అని అన్నారు నాయిని రాజేందర్ రెడ్డి.. బీఆర్ఎస్ నాయకులపై అసత్య ఆరోపణలు చెయ్యడం తప్ప నియోజకవర్గ అభివృద్ధి చెయ్యడం లేదు అన్నారు.ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఎందుకు నిరుపేదలకు సహాయం చేయడం లేదని ప్రశ్నించారు. దుగ్గెంపూడి రంజిత్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఇటీవలే హరీష్ రావు చేతుల మీదుగా 11000 స్కూల్ బ్యాగులు, సుమారు 600 మంది పేద విద్యార్థులకు స్కూల్ ఫీజులు చెక్కులను పంపిణీ చేయడంపై విమర్శలు చేసిన నాయిని రాజేందర్ రెడ్డి, కనీసం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఒక్క పెన్సిల్ అయిన అందించారా అని ప్రశ్నించారు.దాస్యం వినయ్ భాస్కర్,రంజిత్ రెడ్డి అన్న పై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నం,అవాకులు చెవాకులు పేలుతున్నారు మా నాయకులు హరీష్ రావు వస్తుంటే చిల్లర వేషాలు వేసి రాత్రి కి రాత్రి పోలీసులను అడ్డుపెట్టుకొని ఫ్లెక్సీలు చింపింనవు, మా బీఆరెస్ నాయకులు జిల్లాకు ఎవరు వచ్చిన భయపడి ప్రెస్ మీట్లు పెట్టి ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే ఊరుకునేది లేదు. ఇప్పటి వరకు 30 మందికి పైగా బీఆర్ ఎస్ యువ కార్యకర్తలను పోలీస్ లతో అరెస్ట్ చేయించడం , బెదిరింపులు గురిచేయడం ఇది నీ నైజం. భద్రకాళి మాడవిధులు డెవలప్మెంట్ కి నిధులు ఎప్పుడు మంజూరు అయ్యాయి.అపుడు నువ్వు ఎక్కడ ఉన్నావ్, అది మా వినయ్ భాస్కర్ పనులకు అనుమతులు మంజూరు చేపించారు. నీ స్థాయి కి హరీష్ రావు ,కేటీఆర్ గురించి మాట్లాడే అర్హత లేదు. ఇష్టానుసారంగా మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి సారించాలన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ.. నియోజకవర్గ ప్రజలు తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజలే బుద్ధి చెబుతారని మనోజ్ అన్నారు. ఈ కార్యక్రమంలో 29వ డివిజన్ మాజీ అధ్యక్షులు కొడకండ్ల సదాంత్, నాయకులు పానుగంటి శ్రీధర్, వడిచర్ల ప్రసాద్, గంద్రకోట రాకేష్ యాదవ్, శ్రీకాంత్ చారి, శ్యామ్ కుమార్, వీపీ రెడ్డి, శేఖర్, ఎల్లేష్, సందీప్ యాదవ్, స్నేహిత్, తదితరులు పాల్గొన్నారు

## చీజ్ ఆరోగ్యానికి ఎంత మంచిదంటే..?

చీజ్ తో తయారు చేసే ఆహార పదార్థాలు ఎంతో రుచిగా ఉంటాయి. ఇంకా అలాగే చీజ్ కూడా మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. చీజ్ ను తగిన మోతాదులో తీసుకోవడం వల్ల మనం చాలా ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. ఈ చీజ్ ను మితంగా తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. చీజ్ లో క్యాల్షియం చాలా ఎక్కువగా ఉంటుంది. ఇది ఎముకలను ధృడంగా ఇంకా ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. చీజ్ ను తీసుకోవడం వల్ల ఎముకలు గుల్లబారడం ఇంకా ఎముకల పగుళ్లు వంటి సమస్యలు రాకుండా ఉంటాయి.చీజ్ లో ప్రోటీన్ అనేది ఎక్కువగా ఉంటుంది. కండరాలను ఆరోగ్యంగా ఉంచడంలో, దేహ పుష్టికి ప్రోటీన్ అనేది ఎంతో సహాయపడుతుంది. అంతేకాకుండా చీజ్ లో విటమిన్ బి12, విటమిన్ ఎ, ఫాస్ఫరస్ ఇంకా జింక్ వంటి ఎన్నో పోషకాలు ఉన్నాయి. ఇవి సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించడంలో, శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచడంలో, చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో ఇలా చాలా రకాలుగా సహాయపడతాయి. అలాగే బరువు తగ్గడంలో కూడా చీజ్ మనకు సహాయపడుతుంది. ఈ చీజ్ లో క్యాలరీలు, ప్రోటీన్, కొవ్వు పదార్థాలు ఎక్కువగా ఉన్నప్పటికి దీనిని కొద్ది మోతాదులో తీసుకోగానే కడుపు నిండిన భావన కలుగుతుంది.ఇంకా చీజ్ ను తీసుకోవడం వల్ల త్వరగా ఆకలి వేయకుండా ఉంటుంది. అందువల్ల మనం ఇతర ఆహారాలను తక్కువగా తీసుకుంటాము.ఇంకా అలాగే కొన్ని రకాల చీజ్ లు ప్రోబయాటిక్స్ ను ఎక్కువగా కలిగి ఉంటాయి. ఇవి పొట్ట ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఇంకా జీర్ణక్రియ సాఫీగా సాగేలా చేయడంలో దోహదపడతాయి. ఈ విధంగా చీజ్ మన ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుందని దీనిని తగిన మోతాదులో తీసుకోవడం వల్ల మనం సంపూర్ణ ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.కాబట్టి ఖచ్చితంగా చీజ్ ని తినండి. అనేక ఆరోగ్య ప్రయోజనాలని పొందండి.



## మీ ఆరోగ్యం మీ చేతుల్లోనే



శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయి పెరిగినప్పుడు అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంటుంది. ఈ సమస్యలు ముఖ్యంగా ఆర్థరైటిస్, కిడ్నీ సంబంధిత వ్యాధుల రూపంలో కనిపిస్తాయి. అధిక యూరిక్ యాసిడ్ కారణంగా జాయింట్లలో నొప్పులు, వాపులు మొదలవుతాయి. గ్రీన్ కలర్ ఫుడ్స్ దినచర్యలో భాగం చేస్తే ఈ సమస్యను సహజంగా నివారించవచ్చు. పాలకూరలో శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇందులో ఉన్న మెగ్నీషియం శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయిని సమతుల్యంగా ఉంచడంలో ముఖ్యపాత్ర పోషిస్తుంది. పాలకూరను రోజూ తీసుకోవడం వల్ల శరీరానికి పుష్కలమైన పోషకాలు అందించడమే కాక.. ఆరోగ్యాన్ని కాపాడేందుకు సహాయపడుతుంది.పచ్చి బఠానీలలో ఫైబర్ అధికంగా ఉంటుంది.. ఇది శరీరానికి కావలసిన శక్తిని అందిస్తుంది. వీటిలో ఉన్న యాంటీఆక్సిడెంట్లు శరీరాన్ని డిటాక్స్ చేయడంలో తోడ్పడతాయి. గౌట్ వంటి సమస్యలను తగ్గించడానికి ఈ బీన్స్ చాలా ఉపయోగపడతాయి.గ్రీన్ టీ శరీరంలోని హానికరమైన వ్యర్థాలను బయటకు పంపడంలో సహాయపడుతుంది. ఈ టీలో ఉండే యాంటీఆక్సిడెంట్లు, ఆహ్లాదకరమైన రుచి యూరిక్ యాసిడ్ స్థాయిలను తగ్గించడంలో తోడ్పడతాయి. ప్రతిరోజూ ఒక కప్పు గ్రీన్ టీ తాగడం వల్ల మంచి ఫలితాలు పొందవచ్చు. సెలరీలో ఉన్న పోషకాలు మూత్రపిండాల పనితీరును మెరుగుపరుస్తాయి. ఇది శరీరంలోని వాపును తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. యూరిక్ యాసిడ్ స్థాయిని సమతుల్యంగా ఉంచడంలో ఈ ఆకుకూర సహాయపడుతుంది. అవకాడోలో ఆరోగ్యకరమైన కొవ్వులు అధికంగా ఉంటాయి. ఈ పండు శరీరానికి అవసరమైన ఎనర్జీ అందించే ప్రక్రియను మెరుగుపరుస్తుంది. ఇది శరీరంలోని వ్యర్థ పదార్థాలను వెలుపలికి పంపడంలో సహాయపడుతుంది. యూరిక్ యాసిడ్ స్థాయిని తగ్గించడానికి అవకాడో ఉపయోగపడుతుంది. ఆస్పరాగస్‌లో ఫైబర్, ప్యూరిన్లు సమతుల్యంగా ఉంటాయి. ఇది శరీరంలోని హానికరమైన పదార్థాలను తగ్గించడంలో సహాయపడుతుంది. కాబట్టి ఆస్పరాగస్ ను తగిన మోతాదులో తీసుకోవడం మంచిది.గ్రీన్ బీన్స్ లో ప్యూరిన్లు తక్కువగా ఉంటాయి.. అందుకే ఇవి యూరిక్ యాసిడ్ స్థాయిని నియంత్రించడంలో సహాయపడతాయి.

మన దునియా
RNI Number
మన అక్షరం - మన ప్రపంచం



# మహిళా క్రికెటర్లకు ఐసీసీ గుడ్ న్యూస్...

# ప్రెగ్నెన్సీ తర్వాత ఆడేందుకు కొత్త గైడ్‌లైన్స్

**ప్రసవం తర్వాత మహిళా క్రికెటర్లు తిరిగి ఆడేందుకు ఐసీసీ మార్గదర్శకాలు**

**'6-=' ఫార్ములాతో దశలవారీగా పునరాగమనానికి ప్రణాళిక**

**మాతృత్వం, కెరీర్ రెండూ కొనసాగించేలా ప్రోత్సాహం**

**ప్రతి క్రీడాకారిణికి ప్రత్యేక కేస్ మేనేజర్, వైద్య బృందం**

**ఆటగాళ్ల వ్యక్తిగత గోప్యత, ఆరోగ్యానికే పెద్దపీట**



అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) సోమవారం మహిళా క్రికెటర్ల కోసం ఒక కీలకమైన ముందడుగు వేసింది. ప్రసవం తర్వాత తిరిగి మైదానంలోకి అడుగుపెట్టేందుకు వీలు కల్పించే మార్గదర్శకాలను (గైడ్‌లైన్స్) విడుదల చేసింది. మాతృత్వం కారణంగా మహిళా క్రికెటర్ల కెరీర్ ముగిసిపోకూడదనే లక్ష్యంతో, వారికి అవసరమైన మద్దతును అందించేందుకు ఈ కొత్త పాలసీని తీసుకొచ్చింది. మాతృత్వం, ప్రొఫెషనల్ క్రికెట్ రెండూ ఏకకాలంలో సాధ్యమేనని చాటిచెప్పడం ఈ మార్గదర్శకాల ముఖ్య ఉద్దేశం.ఈ గైడ్‌లైన్స్‌లో భాగంగా '6-=' ఫార్ములాను ఐసీసీ ప్రతిపాదించింది. ఇందులో రెడీ (సిద్ధం కావడం), రివ్యూ (సమీక్ష), రీస్టోర్ (పునరుద్ధరణ), రీకండిషన్ (పునఃస్థితికి తీసుకురావడం), రిటర్న్ (తిరిగి ఆడటం), రిఫైన్ (మెరుగుపరచడం) అనే ఆరు దశలు ఉంటాయి. శారీరకంగా కోలుకోవడం నుంచి మొదలుకొని, వైద్య సమీక్షలు, నెమ్మదిగా శిక్షణ ప్రారంభించడం, క్రికెట్‌కు అవసరమైన కండిషనింగ్ సాధించడం, పోటీల్లోకి తిరిగి రావడం, ఆ తర్వాత కూడా ఆరోగ్యాన్ని పర్యవేక్షించడం వరకు ప్రతీ అంశాన్ని ఈ ప్రణాళికలో పొందుపరిచారు.ఆస్ట్రేలియా జట్టు డాక్టర్, ఐసీసీ మెడికల్ అడ్వైజరీ కమిటీ సభ్యురాలు డాక్టర్ ఫిలిప్పా ఇంగే మాట్లాడుతూ, "ఈ మార్గదర్శకాల ముఖ్య ఉద్దేశం.. బిడ్డకు జన్మనివ్వడం కెరీర్‌కు ముగింపు కాదని క్రీడాకారిణులకు భరోసా ఇవ్వడమే. చాలా దేశాల బోర్డులకు గతంలో ఇలాంటి పాలసీలు లేవు. అందుకే అన్ని దేశాలకూ అనుకూలంగా ఉండేలా, వారి అవసరాలకు తగ్గట్టు మార్చుకునేలా ఈ గైడ్‌లైన్స్‌ను రూపొందించాం. ఇది ఒక టెంప్లేట్ లాంటిది. ప్రతి క్రీడాకారిణి, వారి కుటుంబ అవసరాలకు అనుగుణంగా మద్దతు అందించాలి" అని వివరించారు.ఈ మార్గదర్శకాల ప్రకారం, ప్రతి క్రీడాకారిణికి ఒక ప్రత్యేక కేస్ మేనేజర్‌ను నియమించాలని సిఫార్సు చేశారు. సాధారణంగా డాక్టర్ లేదా ఫిజియోథెరపిస్ట్ ఈ బాధ్యతలు చూస్తారు. గర్భం దాల్చినప్పటి నుంచి తిరిగి మైదానంలోకి అడుగుపెట్టే వరకు వీరే ఆమెకు ప్రతినిధిగా వ్యవహరిస్తారు. అంతేకాకుండా, మెడికల్ సిబ్బంది, ఫిజియోథెరపిస్టులు, సైకాలజిస్టులు, డైటీషియన్లు, కోచ్‌లు, కుటుంబ సభ్యులతో కూడిన ఒక బృందం క్రీడాకారిణికి అండగా నిలవాలని ఐసీసీ సూచించింది.ఆటగాళ్ల వ్యక్తిగత స్వేచ్ఛ, గోప్యతకు ఐసీసీ పెద్దపీట వేసింది. గర్భం దాల్చిన విషయాన్ని ఎప్పుడు ప్రకటించాలనే నిర్ణయం పూర్తిగా క్రీడాకారిణిదేనని స్పష్టం చేసింది. సభ్య దేశాల బోర్డులు తప్పనిసరిగా ప్రెగ్నెన్సీ టెస్టులు చేయించరాదని నిర్దేశించింది. గర్భధారణ సమయంలో వ్యాయామాన్ని ప్రోత్సహించినప్పటికీ, శిక్షణ, పోటీలకు సంబంధించిన నిర్ణయాలు వైద్యుల సంప్రదింపులతోనే తీసుకోవాలని పేర్కొంది. సాధారణంగా మొదటి త్రైమాసికం తర్వాత పోటీలకు దూరంగా ఉండాలని సూచించినా, ఎప్పటివరకు ఆడాలనే దానిపై కచ్చితమైన నిబంధన ఏదీ లేదని స్పష్టం చేసింది.2021లో కుమారుడికి జన్మనిచ్చి, ప్రస్తుతం 2026 మహిళల టీ20 ప్రపంచకప్‌లో ఆడుతున్న వెస్టిండీస్ లెగ్ స్పిన్నర్ అఫీ ఫ్లెచర్ ఈ నిర్ణయాన్ని స్వాగతించింది. "మహిళల కోసం ఐసీసీ ఇలాంటి పాలసీని తీసుకురావడం గొప్ప విషయం. దీనివల్ల కుటుంబ బాధ్యతలు నిర్వర్తిస్తూనే కెరీర్‌ను కొనసాగించవచ్చు. శారీరకంగా కోలుకోవడం సవాలుగా అనిపించింది. అంతకంటే ఎక్కువగా నా బిడ్డను వదిలి వెళ్లడం నన్ను చాలా బాధపెట్టింది. అందుకే మైదానంలో ప్రతీ క్షణం వాడి కోసమే ఆడతాను. ప్రతి ఒక్కరి ప్రయాణం భిన్నంగా ఉంటుంది. సరైన మద్దతుతో ఆరోగ్యంగా మారి, ప్రక్రియను నమ్మాలి" అని ఆమె తన అనుభవాన్ని పంచుకున్నారు.శిక్షణా వాతావరణంలో వెసులుబాటు, శిశువు సంరక్షణకు సలహాలు, మైదానంలో పిల్లలకు పాలివ్వడానికి లేదా చూసుకోవడానికి అనువైన గదులు, ప్రయాణ సౌకర్యాలు వంటి ఆచరణాత్మక మద్దతును కూడా ఈ మార్గదర్శకాలలో చేర్చారు. మహిళా క్రికెట్ అభివృద్ధికి తగ్గట్టుగా వారికి మెరుగైన వాతావరణం కల్పించడం చాలా అవసరమని ఐసీసీ ప్రతినిధి తెలిపారు.

# ఐపీఎల్‌లో మెగా ట్రేడ్?.. ముంబైని వీడనున్న హార్దిక్.. జైస్వాల్‌పై ఎంఐ కన్ను!

**ముంబై ఇండియన్స్‌ను వీడనున్న కెప్టెన్ హార్దిక్ పాండ్యా**

**యశస్వి జైస్వాల్ కోసం రాజస్థాన్‌తో ట్రేడింగ్ ఒప్పందం**

**కెప్టెన్సీ దక్కకపోవడంతో రాజస్థాన్‌పై జైస్వాల్ అసంతృప్తి**

**సూర్యకుమార్ యాదవ్ కూడా జట్టును వీడే యోచనలో ఉన్నట్టు సమాచారం**

**జట్టులో ప్రక్షాళన దిశగా ముంబై ఇండియన్స్ యాజమాన్యం అడుగులు**

ఐపీఎల్‌లో అత్యంత విజయవంతమైన ఫ్రాంచైజీలలో ఒకటైన ముంబై ఇండియన్స్‌లో భారీ మార్పులకు రంగం సిద్ధమవుతున్నట్టు కనిపిస్తోంది. కెప్టెన్‌గా విఫలమైన స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా జట్టును వీడటం దాదాపు ఖాయమైంది. అతని స్థానంలో రాజస్థాన్ రాయల్స్ యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్‌ను ట్రేడింగ్ ద్వారా జట్టులోకి తీసుకురావాలని ముంబై యాజమాన్యం తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్టు జాతీయ క్రీడా వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. గుజరాత్ టైటాన్స్ నుంచి భారీ అంచనాలతో ముంబైకి తిరిగివచ్చిన హార్దిక్ పాండ్యా, కెప్టెన్సీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత జట్టును సమర్థంగా నడిపించలేకపోయాడు. జట్టు ప్రదర్శన పేలవంగా ఉండటంతో పాటు, డ్రెస్సింగ్ రూమ్‌లో కూడా విభేదాలు తలెత్తినట్టు వార్తలు వచ్చాయి. ఈ పరిణామాల నేపథ్యంలో, ముంబై ఇండియన్స్‌తో తన ప్రయాణాన్ని ముగించుకోవాలని హార్దిక్ నిర్ణయించుకున్నట్టు తెలుస్తోంది. RevSportz కథనం ప్రకారం.. హార్దిక్ పాండ్యాను రాజస్థాన్ రాయల్స్‌కు ఇచ్చి, ప్రతిగా యశస్వి జైస్వాల్‌ను తీసుకునేందుకు ఇరు ఫ్రాంచైజీల మధ్య చర్చలు చివరి దశలో ఉన్నాయని సమాచారం.మరోవైపు యశస్వి జైస్వాల్ కూడా రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంచైజీతో సంతోషంగా లేనట్టు తెలుస్తోంది. సంజూ శాంసన్ నిష్క్రమణ తర్వాత జట్టులో కీలక ఆటగాడిగా, కెప్టెన్సీ రేసులో జైస్వాల్ ముందుంటాడని భావించారు. అయితే, యాజమాన్యం అతని స్థానంలో రియాన్ పరాగ్‌కు నాయకత్వ బాధ్యతలు అప్పగించింది. దీనికి తోడు 15 ఏళ్ల యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ రాకతో జైస్వాల్ ప్రాధాన్యం తగ్గినట్టు భావిస్తున్నారు. ముంబై రంజీ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న జైస్వాల్‌కు, ముంబై ఇండియన్స్‌లోకి రావడం కెరీర్ పరంగా ఎంతో మేలు చేస్తుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. హార్దిక్ మాత్రమే కాకుండా స్టార్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్ కూడా ముంబై ఇండియన్స్‌ను వీడే యోచనలో ఉన్నట్టు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. జట్టులోని సీనియర్ ఆటగాళ్లను వదులుకోవాలని యాజమాన్యం భావిస్తుండటంతో సూర్యకుమార్ కొత్త జట్టు వైపు చూస్తున్నాడు. అతనికి కెప్టెన్సీ ఆఫర్ ఇచ్చేందుకు ఉత్తరాదికి చెందిన రెండు ఫ్రాంచైజీలు ఆసక్తి చూపుతున్నట్టు తెలుస్తోంది.రోహిత్ శర్మ కెరీర్ చివరి దశలో ఉండటం, హార్దిక్, సూర్యకుమార్ వంటి కీలక ఆటగాళ్లు జట్టును వీడితే ముంబై ఇండియన్స్‌కు కొత్త సూపర్ స్టార్లు అవసరమవుతారు. మూడు ఫార్మాట్లలో భారత జట్టులో కీలక ఆటగాడిగా ఎదుగుతున్న యశస్వి జైస్వాల్, జట్టు భవిష్యత్ ప్రణాళికలకు సరైన ఎంపిక అని యాజమాన్యం భావిస్తోంది. అయితే, అతనికి కెప్టెన్సీ బాధ్యతలు కూడా అప్పగిస్తారా? లేదా? అన్నది ఆసక్తికరంగా మారింది.



# టార్గెట్ 2027 వరల్డ్‌కప్: ఇప్పటినుంచే బీసీసీఐ మాస్టర్ ప్లాన్!



2023 వన్డే వరల్డ్‌కప్ ఫైనల్ ఓటమి గాయం ఇంకా భారత క్రికెట్ అభిమానులను వెంటాడుతూనే ఉంది. స్వదేశంలో అజేయంగా ఫైనల్ చేరిన టీమిండియా చివరి అడుగులో తడబడి ట్రోఫీని చేజార్చుకుంది. ఇప్పుడు ఆ నిరాశను తుడిచిపెట్టి 2027లో మళ్లీ ప్రపంచ కప్‌ను ముద్దాడాలనే లక్ష్యంతో భారత క్రికెట్ బోర్డు ముందడుగు వేస్తోంది. ఇందుకోసం ఇప్పటినుంచే ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు బీసీసీఐ స్పష్టం చేసింది.

స్పష్టమైన రోడ్‌మ్యాప్

2027 వన్డే వరల్డ్‌కప్ కోసం బీసీసీఐ ఇప్పటికే ప్రణాళికలు ప్రారంభించిందని బోర్డు కార్యదర్శి దేవజిత్ సైకియా వెల్లడించారు. అక్టోబర్-నవంబర్ 2027లో జరగనున్న మెగా టోర్నీకి ముందు భారత జట్టు సరిపడా వన్డే క్రికెట్ ఆడేలా షెడ్యూల్ రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఆటగాళ్లను పరీక్షించడంతో పాటు బలమైన జట్టును తయారు చేయడమే లక్ష్యమన్నారు.ఇంగ్లాండ్‌తో వచ్చే నెల జరిగే మూడు వన్డేల సిరీస్ కూడా ఈ ప్రణాళికలో భాగమేనని పేర్కొన్నారు. జులై 14 నుంచి 19 వరకు జరిగే ఈ సిరీస్ భవిష్యత్ కాంబినేషన్లను పరీక్షించేందుకు ఉపయోగపడనుంది. కొత్త వరల్డ్‌కప్ సైకిల్‌లో ఇది కీలక దశగా మారనుంది.

అగార్కర్-గంభీర్ ఒకే దారిలో

భారత జట్టు ఎంపిక కమిటీ ఛైర్మన్ అజిత్ అగార్కర్, ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ మధ్య పూర్తి సమన్వయం ఉందని బీసీసీఐ తెలిపింది. సెలెక్టర్లు, కోచింగ్ సిబ్బంది, జట్టు యాజమాన్యం అందరూ ఒకే లక్ష్యంతో పనిచేస్తున్నారని సైకియా వివరించారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని జట్టును నిర్మించడంపై దృష్టి పెట్టామన్నారు. కేవలం తక్షణ ఫలితాలే కాకుండా 2027 వరల్డ్‌కప్‌ను లక్ష్యంగా చేసుకుని ఆటగాళ్ల ఎంపిక, జట్టు కూర్పు, వ్యూహాలపై నిర్ణయాలు తీసుకుంటున్నట్లు సంకేతాలు ఇచ్చారు.

గిల్ యుగానికి ఆరంభం

2023 వరల్డ్‌కప్ తర్వాత భారత వన్డే జట్టులో అనేక మార్పులు చోటుచేసుకున్నాయి. కెప్టెన్‌గా రోహిత్ శర్మ స్థానంలో శుభ్‌మన్ గిల్ బాధ్యతలు చేపట్టాడు. కొత్త నాయకత్వంలో జట్టు ఇప్పటికే ఆఫ్ఘన్‌పై 3-0తో క్లీన్‌స్వీప్ చేసింది. ఇప్పుడు ఇంగ్లాండ్ సిరీస్‌తో పాటు రానున్న నెలల్లో జరిగే వన్డే మ్యాచ్‌లు 2027 వరల్డ్‌కప్ జట్టుకు పునాది వేయనున్నాయి. యువ ఆటగాళ్లతో పాటు అనుభవజ్ఞులైన క్రికెటర్లతో బ్యాలెన్స్ సాధించడంపై బీసీసీఐ ప్రత్యేక దృష్టి పెట్టింది.

## 'నా బూట్లు అమ్ముడుపోకపోయినా పర్లేదు కానీ..'


## టెస్ట్ రీ-ఎంట్రీపై కింగ్ కోహ్లీ సంచలన వ్యాఖ్యలు!

టీమిండియా బ్యాటింగ్ దిగ్గజం విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్‌లోకి మళ్లీ వస్తాడంటూ కొన్నిరోజులుగా జరుగుతున్న ఊహాగానాలకు తెరపడింది. తాను టెస్ట్ ఫార్మాట్ నుంచి పూర్తిగా తప్పుకున్నానని, మళ్లీ వైట్ జెర్సీ ధరించే ఆలోచనే లేదని తేల్చిచెప్పాడు. ఆదివారం దేశ రాజధాని ఢిల్లీలోని ద్వారకలో జరిగిన తన సొంత స్పోర్ట్స్‌వేర్ బ్రాండ్ 'హఅవ8' కొత్త షూస్ కలెక్షన్ లాంచ్ ఈవెంట్‌లో కోహ్లీ పాల్గొన్నాడు. ఈ సందర్భంగా ప్రముఖ హోస్ట్, కమెడియన్ డానిష్ సైత్ అడిగిన ఒక సరదా ప్రశ్నకు కోహ్లీ నవ్వుతూనే స్పష్టమైన సమాధానాన్ని ఇచ్చాడు.ఈ ఈవెంట్‌లో లాంచ్ చేసిన ప్రత్యేకమైన రెడ్ కలర్ బూట్ల ధరను రూ. 9,230గా నిర్ణయించారు. దీనిపై హోస్ట్ డానిష్ సైత్ స్పందిస్తూ.. కోహ్లీ టెస్ట్ కెరీర్ మొత్తం పరుగులు కూడా సరిగ్గా 9,230 కావడాన్ని గుర్తు చేశాడు. "మీ బ్రాండ్ బూట్ల విక్రయాలను, లాభాలను మరింతగా పెంచడానికి మీరు మళ్లీ టెస్ట్ క్రికెట్ ఆడి మరికొన్ని పరుగులు చేస్తారా?" అని డానిష్ సరదాగా ప్రశ్నించాడు. దానికి కోహ్లీ స్పందిస్తూ.. "నా బూట్లు తక్కువ ధరకే అమ్ముడైనా పర్లేదు కానీ.. నేను ఆ ఫేజ్ నుంచి పూర్తిగా బయటకు వచ్చేశాను. థాంక్యూ" అంటూ నవ్వుతూ బదులిచ్చాడు. దీంతో కొన్ని వారాలుగా కోహ్లీ కోచ్ చేసిన వ్యాఖ్యలతో తెరపైకి వచ్చిన రీ-ఎంట్రీ వార్తలకు పూర్తిగా బ్రేక్ పడింది.విరాట్ కోహ్లీ తన 14 ఏళ్ల సుదీర్ఘ టెస్ట్ కెరీర్‌కు 2025 మే నెలలో గుడ్‌బై చెప్పాడు. మొత్తం 123 టెస్ట్ మ్యాచ్‌లలో 46.85 సగటుతో 30 సెంచరీలు, 31 హాఫ్ సెంచరీలతో 9,230 పరుగులు సాధించాడు. భారత్ తరఫున అత్యధిక టెస్ట్ పరుగులు చేసిన నాలుగో బ్యాటర్‌గా నిలిచిన కోహ్లీ.. 68 మ్యాచ్‌లలో 40 విజయాలతో అత్యంత విజయవంతమైన టెస్ట్ కెప్టెన్‌గా కూడా రికార్డు సృష్టించాడు. ప్రస్తుతం 37 ఏళ్ల కోహ్లీ.. 2027 వన్డే వరల్డ్ కప్ లక్ష్యంగా వైట్-బాల్ క్రికెట్‌పై మాత్రమే దృష్టి సారిస్తున్నాడు. ఇటీవల హ్యామ్‌స్ట్రింగ్ గాయం కారణంగా ఆఫ్ఘనిస్థాన్ వన్డే సిరీస్‌కు దూరమైన విరాట్.. జూలైలో ఇంగ్లండ్‌తో జరగబోయే వన్డే సిరీస్ కోసం ఫిట్‌నెస్ సాధించే పనిలో ఉన్నాడు.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

## నా కెరీర్‌కు థియేటరే పునాది.. నేను ఈరోజు ఈ స్థాయిలో ఉన్నానంటే కారణం అదే: విజయ్ దేవరకొండ



**నటనపై తన ఆసక్తిని రంగస్థలంపైనే కనుగొన్నానన్న విజయ్**

**కెరీర్ ప్రారంభంలో ఎలాంటి అవకాశం వచ్చినా చేసేవాడినని వెల్లడి**

**నటుడిగా, వ్యక్తిగా తనను థియేటర్ తీర్చిదిద్దిందని వ్యాఖ్య**

**భార్య రష్మికతో కలిసి 'రణబాలి' చిత్రంలో నటిస్తున్న విజయ్**

ప్రముఖ టాలీవుడ్ హీరో విజయ్ దేవరకొండ తన నటన ప్రస్థానం గురించి, కెరీర్ తొలినాళ్లలోని అనుభవాల గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. నటనపై తనలో ఆసక్తిని పెంచడంలో, తనను తాను నటుడిగా తీర్చిదిద్దుకోవడంలో థియేటర్ (రంగస్థలం) కీలక పాత్ర పోషించిందని ఆయన వెల్లడించారు. తన కెరీర్‌కు థియేటర్ అనుభవమే బలమైన పునాది వేసిందని స్పష్టం చేశారు.తన ప్రయాణాన్ని గుర్తుచేసుకుంటూ విజయ్ మాట్లాడుతూ.. "కెరీర్ ప్రారంభంలో ఫలానా ప్రాజెక్ట్ చేయాలని ఎంచుకునే అవకాశం నాకు లేదు. ఏ పని దొరికినా, ఏ వేదిక దొరికినా దాన్ని సద్వినియోగం చేసుకోవాలనే తపన మాత్రమే ఉండేది. నా నైపుణ్యాన్ని మెరుగుపరుచుకోవడానికి, నా ప్రతిభను ప్రజలకు చూపించడానికి ఏదో ఒక అవకాశం కావాలి అనుకునేవాడిని" అని వివరించారు. చిన్న వయసులోనే తనలోని శక్తిని సరైన మార్గంలో పెట్టేందుకు రంగస్థలం ఎంతగానో దోహదపడిందని విజయ్ తెలిపారు. నటుడిగా, వ్యక్తిగా తనను తీర్చిదిద్దడంలో థియేటర్ పాత్ర ఎంతో ఉందని అన్నారు. థియేటర్ మనలోని బంధనాలను తెంచి, మనకు స్వేచ్ఛను ఇస్తుందని, నటుడిగా పూర్తిగా విముక్తి కలిగిస్తుందని ఆయన పేర్కొన్నారు.ఇక, విజయ్ కెరీర్ విషయానికొస్తే.. ప్రస్తుతం ఆయన పలు ఆసక్తికరమైన ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. తన భార్య, నటి రష్మిక మందన్నతో కలిసి 'రణబాలి' అనే పీరియాడిక్ డ్రామాలో నటిస్తున్నారు. 'గీత గోవిందం', 'డియర్ కామ్రేడ్' తర్వాత వీరిద్దరూ కలిసి నటిస్తున్న మూడో చిత్రమిది. వివాహం తర్వాత వీరిద్దరూ కలిసి స్క్రీన్ షేర్ చేసుకోనుండటం ఇదే తొలిసారి కావడంతో సినిమాపై అంచనాలు పెరిగాయి. 1850ల నాటి వాస్తవ సంఘటనల స్ఫూర్తితో ఈ సినిమా తెరకెక్కుతున్నట్లు తెలుస్తోంది. చరిత్ర పుస్తకాల్లోకి ఎక్కని, బ్రిటిష్ వారు తప్పుగా చిత్రీకరించారని ఆరోపణలున్న కొన్ని ఘటనలను ఈ సినిమా వెలుగులోకి తీసుకురానుందని సమాచారం. ఈ చిత్రంతో పాటు 'రౌడీ జనార్దన', 'ఎణ ఇ శౌర్యువ్ (వర్కింగ్ టైటిల్)' అనే మరో రెండు ప్రాజెక్టులు కూడా విజయ్ చేతిలో ఉన్నాయి.

## చిరు-బాబీ సినిమా.. హైదరాబాద్‌లో చిత్రీకరణ ప్రారంభం

**మెగా 158 రెండో షెడ్యూల్ హైదరాబాద్‌లో ప్రారంభం**

**ఇటీవలే పొల్లాచ్చిలో తొలి షెడ్యూల్ పూర్తి చేసిన చిత్రబృందం**


**చిత్రీకరణ శరవేగంగా జరుగుతోందని వెల్లడించిన నిర్మాతలు**

**చిరంజీవి, బాబీ కాంబినేషన్‌లో వస్తున్న రెండో చిత్రం**

**కేవీఎన్ ప్రొడక్షన్స్ నిర్మాణంలో యాక్షన్ ఎంటర్‌టైనర్**

మెగాస్టార్ చిరంజీవి హీరోగా, దర్శకుడు బాబీ కొల్లి తెరకెక్కిస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ మెగా158 చిత్రీకరణ శరవేగంగా సాగుతోంది. ఇటీవలే పొల్లాచ్చిలో తొలి షెడ్యూల్ పూర్తి చేసుకున్న ఈ సినిమా, సోమవారం నుంచి హైదరాబాద్‌లో రెండో షెడ్యూల్ షురూ చేసింది. ఈ విషయాన్ని నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ సోషల్ మీడియా ద్వారా అధికారికంగా ప్రకటించింది."పొల్లాచ్చిలోని అందమైన లొకేషన్ల నుంచి మరో భారీ ఘట్టంలోకి అడుగుపెట్టాం. మెగా158 రెండో షెడ్యూల్ హైదరాబాద్‌లో శరవేగంగా జరుగుతోంది. మెగాస్టార్ ప్రతి షాట్‌ను అద్భుతంగా, ప్రతి సన్నివేశాన్ని ఓ వేడుకలా మలుస్తున్నారు" అని చిత్రబృందం ఎక్స్‌లో పోస్ట్ చేసింది. ఈ చిత్రానికి 'ది బ్లడీ బెంచ్‌మార్క్' అనే ట్యాగ్‌లైన్‌ను కూడా జోడించారు.గత వారమే ఈ సినిమా తొలి షెడ్యూల్ తమిళనాడులోని పొల్లాచ్చిలో పూర్తయిన సంగతి తెలిసిందే. ఈ షెడ్యూల్‌లో చిరంజీవితో పాటు ప్రధాన తారాగణంపై కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. ఇటీవలే ఈ చిత్రంలోకి నటి అనసూర రాజన్‌ను స్వాగతించారు.విజయవంతమైన 'వాల్తేరు వీరయ్య' తర్వాత చిరంజీవి, బాబీ కొల్లి కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా ఇది. ఈ చిత్రానికి ఎస్.ఎస్. థమన్ సంగీతం అందిస్తుండగా, 'జైలర్' ఫేమ్ విజయ్ కార్తీక్ కన్నన్ సినిమాటోగ్రాఫర్‌గా పనిచేస్తున్నారు. కేవీఎన్ ప్రొడక్షన్స్ పతాకంపై వెంకట్ కె నారాయణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సినిమా కోసం చిరంజీవి జిమ్‌లో కసరత్తులు చేస్తున్న వీడియో ఇటీవలే విడుదలై అభిమానుల్లో ఆసక్తిని పెంచింది.






## బాక్సాఫీస్ వద్ద సమంత హవా.. 3 రోజుల్లో 'మా ఇంటి బంగారం' కలెక్షన్లు ఎంతంటే?

**సమంత 'మా ఇంటి బంగారం'కు బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు**

**తొలి మూడు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ. 43 కోట్లకు పైగా గ్రాస్**

**నిన్న అత్యధికంగా రూ. 15 కోట్ల కలెక్షన్లు**

**త్వరలోనే రూ. 50 కోట్ల క్లబ్‌లో చేరే అవకాశం**

స్టార్ హీరోయిన్ సమంత ప్రధాన పాత్రలో నటించిన 'మా ఇంటి బంగారం' చిత్రం బాక్సాఫీస్ వద్ద అద్భుతమైన వసూళ్లతో దూసుకుపోతోంది. ఈ నెల 19న థియేటర్లలో విడుదలైన ఈ సినిమా, తొలి వారాంతంలోనే ప్రపంచవ్యాప్తంగా రూ. 43 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్లు సాధించినట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు ఓ ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేసింది. 'బ్లాక్‌బస్టర్ బంగారం' అని పేర్కొంటూ విడుదల చేసిన ఈ పోస్టర్ ఆకట్టుకుంటోంది. విడుదలైన తొలి రోజైన శుక్రవారం ఈ సినిమా రూ. 13.15 కోట్ల గ్రాస్ రాబట్టింది. రెండు రోజులు ముగిసేసరికి వసూళ్లు రూ. 28 కోట్లను దాటాయి. ఇక, వీకెండ్‌లో చివరి రోజైన ఆదివారం నాడు కలెక్షన్లు మరింత పెరిగాయి. ఒక్క ఆదివారమే ఏకంగా రూ. 15 కోట్ల గ్రాస్ వసూలు చేసిందని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. రోజురోజుకూ పెరుగుతున్న వసూళ్ల సరళిని బట్టి చూస్తే, ఈ చిత్రం త్వరలోనే రూ. 50 కోట్ల క్లబ్‌లో చేరడం ఖాయంగా కనిపిస్తోంది.ఫ్యామిలీ క్రైమ్ కామెడీ డ్రామాగా తెరకెక్కిన ఈ చిత్రానికి ప్రముఖ దర్శకురాలు నందినీ రెడ్డి దర్శకత్వం వహించారు. సినిమాకు ప్రేక్షకుల నుంచి వస్తున్న ఆదరణతో చిత్రయూనిట్ ఆనందం వ్యక్తం చేస్తోంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2023/85680, Cel1 No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com